website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-
మార్చి 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-



యజ్ఞోపవీతం పాఠకులకు ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు...

## బ్రాహ్మణ ఆణిముత్యాలు



ఈశ్వరచంద్ర విద్యాసాగర్



మదనమోహన్ మాలవ్య
భారతరత్న అవార్డు గ్రహీత

## ప్రముఖుల పరిచయం



M.A.



మయూర్ హెర్బల్ ఫినాయిల్

ROSE, JASMINE, SANDAL, FRESH, LEMON

అందరికీ అందుబాటు ధరలో కేవలం రు. 2/- లకే పౌచ్ ప్యాక్.

మీ పరిసరాల పరిశుభ్రతే పరిపూర్ణ ఆరోగ్యం !



Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం.ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము. మీ పెళ్ళిరోజు, పుట్టినరోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదీన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



**నూతన రూములు నిర్మాణం జరుగుతున్నవి.**
**దాతలకు అద్భుత అవకాశం**
**రూ. 2.50 వేలు (రెండు లక్షల యాభై వేలు)**
**చెల్లించిన మీ పేరుతో అధునాతన సౌకర్యాలతో రూముల నిర్మాణం జరుగును. దాతకు శాశ్వతంగా ప్రతి సంవత్సరం 20 రోజులు ఉచితంగా ఉండేందుకు అవకాశం కలదు.**

**కేవలం 5 రూముల వరకే అవకాశం కలదు. రూముల నిర్మాణం జరుగుచున్నది.**
**దాతలు ఈ అవకాశం వినియోగించుకోగలరు.**

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం /మాసికాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c. No. 34626506882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012198, Branch Code 12918 ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.

PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.

సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది. ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక.

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్సర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి,సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.
మేనేజర్, యజ్ఞోపవీతం,

ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.



**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువ:। ఓం త థ్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్



సంపుటి : 12 (8) మార్చి 2015 సంచిక : 12

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| మార్చి,ఏప్రిల్,మే,జూన్ నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| బ్రాహ్మణులను గౌరవించలేకపోతే కనీసం సమానంగా ఆదరించడం కనీస ధర్మం కాదా? | : | 7,8,9,11 |
| ప్రకటన | : | 10 |
| ఇస్లాం తొలి ప్రవక్త శివుడు | : | 12 |
| ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం - | : | 13,14 |
| మన్మధనామ సంవత్సర ఫలితాలు-బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాధశర్మ | : | 15 |
| ధారావాహికం: మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 16 |
| యజుషశాఖలు-శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ. | : | 17,18 |
| పురాణ మీమాంస- శ్రీకప్పగంన్తుల సుబ్బరామ సోమయాజుల సిద్ధాంతి | : | 19 |
| ధారావాహికం: బ్రాహ్మణ ఆణిముత్యాలు-ఈశ్వరచంద్ర విద్యాసాగర్ | : | 20 |
| ప్రముఖుల పరిచయం : డా॥బి.వి.సుబ్రహ్మణ్యం. | : | 21 |
| భారతరత్న పొందిన బ్రాహ్మణుడు-మదన్‌మోహన్‌మాలవ్య | : | 22,23 |
| వార్తలు | : | 23,24 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 25 |
| వార్తలు | : | 26,27 |
| త్రిపురాంతకం మహాశివరాత్రి విరాళాల జాబిత | : | 28 |
| వార్తలు | : | 29 |
| ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం,వార్తలు | : | 30,31 |
| ధారావాహికం:చిన్నారుల పేజి | : | 32,33 |
| మార్చి నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37,38 |


**మా పాఠకులకు,చందాదారులకు మరియు ప్రకటనకర్తలకు ఉగాది మరియు శ్రీరామనవమి పర్వదిన శుభాకాక్షలు!**
**- యజ్ఞోపవీతం యాజమాన్యం.**

email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260.
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా,సెల్7842691270.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: 9966250595ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవలెను.

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యావందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. <u>మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.</u>

***సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...***

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

### ఫిబ్రవరి నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీఏ.సుదర్శనరావు - ఇద్దరిని

మా నెల్లూరు ఆత్మీయులు శ్రీ కామేశ్వరప్రసాద్-ఒకరిని.

త్రిపురాంతకం అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు-ముగ్గురిని.

హైదరాబాద్‌కు చెందిన ఆత్మీయులు శ్రీ ఇంగువ వెంకటేశ్వరశర్మ-ఒకరిని.

మా ఉండి ప్రతినిధి శ్రీకొండూరి వెంకటసుబ్రహ్మణ్యం- ముగ్గురిని.

వధువుల వరుల జాబితా

యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3

మార్చిలో విడుదల

400 మంది అమ్మాయిలు+
250మంది అబ్బాయిల జాబిత,
వివరాలకు: 9966260595.
వెల రూ.200/- యం.ఓ లేదా డి.డి లేదా
ఆన్‌లైన్‌లో పంపిన కొరియర్‌లో పంపబడును.

## DECLARATION


**Statement about ownership and other Partuculars about YEGNOPAVEETHAM (According to Form IV Rule 8, circulated by Register of Newspapers for India.)**


| | |
|---|---|
| 1. Place of Publication | : MARKAPUR-523316, Prakasam Dist., A.P |
| 2. Periodicity of Publication | : Monthly |
| 3. Printer's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | :5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 4. Publisher's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 5. Editor's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 6. Name & Address of the Individuals who own the news or shareholder holding more than 1% of the capital | :5/51, Sivalayam Street MARKAPUR-523316 Prakasam dist., |

I, ORUGANTI MALLIK, hereby declare that the particulars given abover are true to the best of my knowledge and belief.

Sd.
ORUGANTI MALLIK
Date: 28-02-2015. Signature of the Publisher.

గాయత్రి యంత్రం





# సంపాదకీయం

## మన సమస్యలు తీర్చే నాథుడే లేరా?

**ఆ**ంధ్రరాష్ట్రంలో రాష్ట్రస్థాయి సంఘాలు రెండైతే ఏర్పడ్డాయి కానీ,వారెవరికీ బ్రాహ్మణుల సమస్యలే పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వారికి దశ,దిశ ఏమిటో తెలియని స్థితిలో ఉన్నారనిపిస్తుంది. వారికి కొత్తగా వచ్చిన పదవులు చూసి,తమస్థాయి పెరిగిందని మురిసిపో తున్నట్లు కన్పింస్తుందేకానీ,బ్రాహ్మణుల సమస్యలపై వారి ఆలోచనా విధానం ఏమిటో బోధపడలేదు. ఎన్నికగా కాకుండా ఎంపికతో పదవులు దక్కించుకున్నందున వారు బ్రాహ్మణుల సమస్యలపై దృష్టిపెట్టడం,వాటిపై మాట్లాడే అవసరం లేకుండాపోయింది.ఆతర్వాత కాలమేమొ గడిచిపోతున్నది.రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం కూడా ఆసన్నమయ్యింది.రాష్ట్ర సమాఖ్యకు కొత్తగా ఎంపికైన రెండు సంఘాల ప్రతినిధుల్లో ఒక్కరూ కూడా రాష్ట్రముఖ్యమంత్రిని కలిసి ఇవీ మాసమస్యలని వినతిపత్రం ఇప్పటికీ ఇవ్వలేదు.ఇప్పటికే బడ్జెట్‌పై మంత్రుల ప్రతిపాదనలు తయార య్యాయి.మన దౌర్భాగ్యం మనగురించి ఆలోచించేందుకు లేదా మన తరుపున విజ్ఞప్తి చేసేందుకు మంత్రివర్గంలో ఒక మంత్రీ లేదూ,ఒక అధికార శాసస సభ్యుడూ లేడు.ఒక యం.యల్.సీ కూడా లేడు.ఇక మనమీద అంటే మన రాష్ట్ర సంఘాలపైనే ఆధారపడి వుంది.మరి వారు స్తబ్ధతతలో ఉంటే మనకు దిక్కెవరు చెప్పండి.

చంద్రబాబుగారు బ్రాహ్మణులకోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఒక కార్పరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపి,రూ.25కోట్లు కేటాయిస్తున్నట్లు జీవో అయితే ఇచ్చారు గానీ,ఇంతవరకు ఒక్కరూపాయి రాల్చలేదు.ఇంతవరకు దాని విధివిధానాలు వెల్లడించలేదు. ఈ మార్చితో ఆకేటాయించినట్లు ప్రకటింపబడిన రూ.25కోట్లు మురిగిపోయినట్లే.ఈ కార్పరేషన్‌లో సభ్యులుగా నియమింపబడిన వారందరూ అధికారరీత్యా ఉన్న ఐ.ఏ.యస్‌లు. వారుకూడా బ్రాహ్మణేతరులే! ఒక్క దేవాదాయ కమీషనర్ అనూరాధ తప్ప.కార్పొరేషన్ కళ్ళాలన్నీ బి.సి.కార్పోరేషన్‌కే అప్పగించారు. జి.వో విడుదల తర్వాత ప్రభుత్వం నియమించిన వారందరూ కలిసి ఒక్క సమావేశం కూడా జరుపుకోలేదు. అయ్యా ! మీరు సమావేశం జరుపుకొని మమ్మల్ని ఉద్ధరించండి- అని బ్రాహ్మణ నేతలెవరూ వారిని ఎవరూ కలవలేదు.ఆ ప్రయత్నం చేయలేదు. రూ.10/- షేర్లగా అమ్ముతామని ఆ జీ.వోలో వున్నది. ఏకార్పోరేషన్‌కు లేనిది **మనకే** ఆ విధానం ఎందుకో నిలదీసి అడగాల్సివుంది.2015-2016 బడ్జెట్‌లో కేటాయింపులు మరియు విధివిధానాలు వెల్లడించాలి.అలాగే నిధుల విడుదల జరగాలి. అలా జరిగేలా మనం పోరాడాలి. ముందు విజ్ఞప్తి చేయాలి.అలా జరగనప్పుడే మనం పోరాటానికి సిద్ధపడాలి. దీనిపై మన సమాఖ్య వారు స్పంధించకపోతే నిరుపయోగమే అవుతుంది. మనకు అనేక సమస్యలు సామాజిక,రాజకీయ,ఉద్యోగ,ఉపాధి సమస్యలున్నాయి. ఆ సమస్యలకు మనం పరిష్కారాన్ని అన్వేషించాలి. తగు సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలి. అలా చేరకపోతే మన పదవులు లెటర్‌ప్యాడ్‌లకు,విజిటింగ్ కార్డులకే పరిమితమైతుంది. కొత్త రాజధానికి దగ్గరలో బ్రాహ్మణభవన్‌కు గుంటూరులోనో లేదా విజయవాడలోనే స్థల సేకరణ జరగాలి,భవననిర్మాణానికి నిధులు రాష్ట్ర ప్రభుత్వంతో కేటాయించబడాలి. తెలంగాణ ప్రభుత్వం బ్రాహ్మణ భవన్‌కు రూ,10కోట్లు కేటాయించింది. అలాగే ఆంధ్రరాష్ట్రంలో కూడా జరగాలి. తెలంగాణాలో కూడా ఆంధ్రరాష్ట్రంలో జీ.వో వలె బ్రాహ్మణకార్పోరేషన్‌కోసం తెలంగాణా బ్రాహ్మణ మరియు అర్చక సంఘం పోరాడి,నిధులు రాబట్టేలా చూడాల్సి వుంది.రెండు రాష్ట్రాల బ్రాహ్మణ సంఘాలవారు అహర్నిశలు కష్టపడి మన సమస్యల పరిష్కారంకోసం పోరాడాల్సివుంది.ఇంకెందుకు ఆలశ్యం పదండి ముందుకు పదండి ముందుకు..అంటూ . . .



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham.com

# మార్చి ,ఏప్రెల్,మే,జూన్ నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహూర్తాలు

## 2015 మార్చి నెల పండుగలు

6 హోలి

**21 ఉగాది** (తెలుగు, కన్నడ, మరాఠి, (ఉత్తర్‌ప్రదేశ్))

**28 శ్రీరామనవమి**

## ఏప్రిల్‌నెల పండుగలు-సెలవులు

3 గుడ్‌ఫ్రైడే

4 మహాచైత్రీ, ఇంద్రపూజ, చంద్రగ్రహణం

5 యీష్టరు దినము

14 మేష సంక్రమణము ప 3.27, సౌరవత్సరాది

15 మత్రత్రయ ఏకాదశీ

17 మాసశివరాత్రి,

18 సర్వ అమావాస్య

20 చంద్రదర్శనం

21 పరశురామజయంతి, అక్షయతృతీయ, సింహాచల చందనోత్సవము రజ్జబ్‌నెల ప్రా॥

23 శ్రీశంకరాచార్య జయంతి

28 వాసవీ జయంతి

29సర్వ ఏకాదశి, అన్నవరం, కాళ్ళ కూరు, అన్నపరప్పాడు, అత్తిలి, స్వామివార్ల కళ్యాణం.

## మే-2015

1 మేడే, శ్రీనృసింహ ద్వాదశి

3 బుద్ధ పూర్ణిమ

4 వ్యాస పూర్ణిమ

7 సంకటహర చతుర్థి

11 కృత్తిక కార్తె, నిజ కార్తరీ

13 హనుమజ్జయంతి

16 మాస శివరాత్రి, శని త్రయోదశి

19 బుద్ధ జయంతి

25 రోహిణీ కార్తె

29 నిర్జల ఏకాదశి, కార్తరీ త్యాగము

30 కూర్మ ద్వాదశి.

జూన్ పండగలు

1. ఏరువాక పూర్ణిమ, వటసావిత్రి వ్రతం

6. సంకటహర చతుర్థి

8. మృగశిర కార్తె

14. మాస శివరాత్రి

15. మిథున సంక్రమణం

17. అధిక ఆషాఢం

18. రంజాన్ నెల ప్రారంభం

22. ఆరుద్ర కార్తె

28. మత్రత్రయ ఏకాదశి

## 2015 మార్చి శుభముహూర్తాలు

2015 మార్చి 1 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి, పుష్యమి నక్షత్రము, మకరలగ్నము తె.4.28 ని॥లకు గృహప్రవేశము

2015 మార్చి 4 బుధవారం ఫాల్గుణ శుద్ధ చతుర్థి మఖ నక్షత్రం, ధనుర్లగ్నము రా.2.50 ని॥లకు వివాహము

2015 మార్చి 7 శనివారం ఫాల్గుణ బహుళ విదియ, ఉత్తర నక్షత్రం మేషలగ్నము, ఉ.8.30 ని॥లకు ఆన్నప్రాశన, అక్షరాభ్యాసము, వివాహము ఉపనయనము

2015 మార్చి 7 శనివారం ఫాల్గున బహుళ విదియ, హస్త నోత్రం, ధనుర్లగ్నం రా.2.36 ని॥లకు వివాహము, గృహప్రవేశము

2015 మార్చి 8 ఆదివారం ఫాల్గుణ బహుళ తదియ, హస్త నక్షత్రం, మేషలగ్నము ఉ.9.30ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము వివాహము

2015 మార్చి 15 ఆదివారం ఫాల్గుణ బహుళ దశమి, ఉత్తరాషాఢ నక్షత్రం, తులా లగ్నము, రా.9.54 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

## ఎప్రిల్ నెల:2015శుభముహుర్తాలు

6 సోమ బ విదియ స్వాతి డోలారోహణ క్రయవిక్రయాదీనాం మిథునం రాజా ఉ 10.59 (సవాంశ)

7 మంగళ తదియ అనూరాధ గృహారంభ ప్రవేశాదీనాం కుంభో ర తె.4.22

8 బుధ చవితి అనూరాధ డోలారోహణ క్రయవిక్రయాదీవాం సింహో ర ప 3.53

10 శుక్ర షష్టి మూల డోలారోహణ ఉపనయన వివాహ క్రయవిక్రయాదీనాం మిథునం (నవాంశ ఉ 10.16) సింహో ర ప 3.45 డోలారోహణస్య

11 శని సప్తమి ఉ.షా గృహప్రవేశస్య కుంభోర తె 4.06

12 ఆది అష్టమి ఉ.షా డోలారోహణస్య సింహో మతాం ర సా 3.36 శ్రవణం గృహారంభ ప్రవేశాదీనాం కుంభో నమ: తె 4.02 (రి:ఫ చంద్ర:)

21 మంగళ శు తదియ రోహిణి (వివాహస్య) కుంభో ర తె 3.26

22 బుధ చవితి రోహిణి అన్నప్రాశనోపనయ నాక్షరస్వీకార వివాహ క్రవిక్రయాదీనాం మిథునం చోర: ఉ 10.48 (రి:ఫ చంద్ర) మృగశిర డోలారోహణ క్రవిక్రయాదీనాం సింహో ర ప 2.56 వివాహస్య మకరో ర రా 1.03 వివాహగృహారంభ ప్రవేశాదీనాం కుంభో వసు: రా 3.22

24 శుక్ర షష్టి అర్ధ అశ్వలాయనోపనయనస్య మిథునం ర ఉ 10.40 (దు.స్పర్శ) పునర్వసు గృహారంభస్య కుంభో ర తె 3.13

25 శని సప్తమి పునర్వసు అన్న రపాశనోపనయనన నాక్షర స్వీకార క్రయవిక్రయ గృహారంభాదీనాం మిథునం మతాం ర ఉ 10.35 డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకో ర ప 11.33 సింహో వసు: ప 2.43

26 ఆది అష్టమి పుష్యమి డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకో ర ప 11.28

29 బుధ ఏకాదశి ఉ.ఫ.వివాహ గృహారంభవ్రేశాదీనాం కుంభో రాజా రా 2.37 (7 చంద్ర:)

## మేనెల శుభముహూర్తాలు:

మే 1 శుక్రవారం వైశాఖ శుద్ధ త్రయోదశి, హస్త నక్షత్రం, కర్కాటక ట్నం ఉ.11.45 నిముషములకు వివాహం, నూతన క్రయ విక్రయములకు.

మే 3 ఆదివారం వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రం,కరాటక ట్నం, మ.11.48 నిముషములకు డోలారోహణం, క్రయవిక్రయాదులు, విద్యారంభం, హస్త నక్షత్రం, మకరలగ్నం, తె.4.07 ని॥లకు గృహప్రవేశము

మే 4 సోమవారం వైశాఖ బహుళ పాడ్యమి, విశాఖ నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.11.10 ని.లకు డోలారోహణం, క్ర విక్రయాదులకు. విద్యారంభం

మే 6 బుధవారం వైశాఖ బహుళ తదియ, అనూరాధ నక్షత్రం, కర్కాట లగ్నం ఉ.10.46 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, వివాహం

మే 8 శుక్రవారం వైశాఖ బహుళ పంచమి, మూలా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ10.51 ని॥లకు అన్నప్రాశన, క్రయ, విక్రయాదులకు, విద్యారంభం.

మే 10 ఆదివారం వైశాఖ బహుళ సప్తమి, ఉత్తరాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.48 ని॥లకు డోలారోహణం, ఉపనయనం విద్యారంభం.

మే 24 ఆదివారం జ్యేష్ఠ శుద్ధ పస్తమి, ఆశ్లేష నక్షత్రం, కర్కాటలక లగ్నం, ఉ.9.58 ని॥లకు వివాహం. నూతన విద్యారంభం, ఉపనయనం

మే 25 సోమవారం జ్యేష్ఠ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, కర్కాటక లగ్నము ఉ.9.59 ని॥లకు అన్నప్రాసన, క్రవిక్రయాదులకు ఉపయనం, డోలారోహణం

మే 28 గురువారం జ్యేష్ఠ శుద్ధ దశమి, ఉత్తర నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.9.48 ని॥లకు నూతన విద్యారంభం, క్రయ విక్రయాదులకు, ఉపనయనం,

మే 29 శుక్రవారం జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, హస్త నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.10.11 ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం

## జూన్ నెల పండుగలు, శుభముహూర్తాలు

జూన్ 3 బుధవారం జ్యేష్ఠ బహుళ పాడ్యమి, జేష్ఠ నక్షత్రం, కర్కాట లగ్నము, ఉదయం 9.35 ని॥లకు అన్నప్రాశన, డోలారోహణం, విద్యారంభం, వివాహం

జూన్ 4 గురువారం జ్యేష్ఠ బహుళ విదియ, మూల నక్షత్రం, కర్కాట లగ్నం ఉదయం 9.35 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

జూన్ 5 శుక్రవారం జ్యేష్ఠబహుళ తదియ, పూర్వాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.50 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వృత్తి వ్యాపారాదులకు.1


జూన్ 7 ఆదివారం జ్యేష్ఠ బహుళ పంచమి, శ్రవణా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.54 ని॥లకు డోలారోహణం, ఉపనయనం,, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు.

జూన్ 8 సోమవారం జ్యేష్ఠ బహుళ షష్టి, ధనిష్ఠ నక్షత్రం, కర్కాటక టగ్నం, ఉ.8.56 ని॥లకు విద్యారంభం, ఉనయనం, క్రయవిక్రయాదులకు.

జూన్ 11 గురువారం జేష్ఠ బహుళ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కర్కాటక గ్నం ఉ.8.48లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశనచ క్రయవిక్రయాదులకు, జ్యేష్ఠ బహుళ దశమి, రేవతి నక్షత్రం, సింహలగ్నం, ఉ.11.39 ని॥లకు గృహోపకరణాలకు, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.

జూన్ 12 శుక్రవారం జ్యేష్ఠ బహుళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.36 ని॥లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు జ్యేష్ఠ బముళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, మకరలగ్నం రా.9.44 ని॥లకు వివాహం, గృహప్రవేశములు.

**మనుషులు చేసే చెడు, వారు చనిపోయాక కూడా కొనసాగుతుంది. మంచి మాత్రం వారితోనే భూస్థాపితమై పోతుంది. అదే విచిత్రం!**



# బ్రాహ్మణులను గౌరవించలేకపోతే కనీసం సమానంగా ఆదరించడం కనీసధర్మం కాదా!



రచన: వనం జ్వాల నరసింహారావు

నువ్వెవరివి? అని అడుగుతే తాను ఎవర్లో ఎంటో చెప్పుకో లేని స్థితిలో ఉన్నారు నేటి బ్రాహ్మణులు. బ్రాహ్మణ ఔన్నత్యాన్నీ, బ్రాహ్మణ మూల విశేషాలను ఏమాత్రం తెలియని అనేక మంది తమ నోటికొచ్చినట్టు బ్రాహ్మణులను చిన్న చూపు చూస్తూ మాట్లాడే రోజులొచ్చాయి. తమ గురించి తాము చెప్పుకోలేని పరిస్థితి బ్రాహ్మణులకు కలిగింది.

సామూహిక జన జీవన వ్యవస్థే సమాజం అంటూ ప్రారంభించి, అనేకానేక విషయాలను, సంక్షిప్తంగా అంటూనే, వివరంగా తెలియచేసే ప్రయత్నంలో పాలకోడేటి సఫలమయ్యా రనడంలో సందేహం లేదు. వివరాలలోకి పోతే... ప్రపంచలో ఎన్ని మతాలున్నా హైందవ మతానికి, లేదా వైదిక మతానికి ఒక ప్రత్యేకత ఉంది. వాల్మీకి రామాయణం రాసే కాలంలోనే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాలు వాడుకలో ఉన్నాయి. మరో వాదన ప్రకారం, ఆర్యులు ఆంధ్రదేశం రాక ముందు, చాతుర్వర్ణ పద్ధతి లేదు. ఐతే పుట్టుకతో అందరూ శూద్రులే ఐనప్పటికీ, తమ తమ విధి నిర్వహణ సంస్కారాలను బట్టి, బ్రహ్మజ్ఞానం సంతరించుకున్న తదుపరి బ్రాహ్మణులుగా అవుతారని శంకరాచార్యులవారు వివరించారు. ఆయన చెప్పిన దాని ప్రకారం ద్విజులని, విప్రులని, బ్రాహ్మణులని మూడు విడి విడి పదాలున్నాయి. వీటి అర్థం ఒకటే ఐనా, కొంత వ్యత్యాసం ఉంది. ఐతే లోతుగా పోతే బ్రాహ్మణులని పిలిపించుకోవాలంటే బ్రహ్మజ్ఞానం పొందడం తప్పనిసరి. సమాజం అభివృద్ధి చెందిన నేడు కూడా, సామాజిక అవసరాల దృష్ట్యా, చాతుర్వర్ణాలుండవచ్చు కదా! ఇలాంటి వ్యవస్థ ప్రాచీన కాలం నాటి ఈజిప్ట్, బాబిలోనియాలతో సహా, చైనా దేశంలోనూ ఉండేదట. అక్కడి వాడుక ప్రకారం వారిని పూజారులుగా, పాలకులుగా, వృత్తి దారులుగా, బానిసలుగా విభజించారు. అలానే ప్రాచీన ఇరాన్‌లో పిస్త్రీ అనే నాలుగు వర్ణాలుండేవి.

**ఇక కులం అంటే ఏమిటో చూద్దాం.** ఒక అర్థం ప్రకారం కులమంటే **"నివాసం"**, వర్ణాలు వేరు, జాతులు వేరు, వర్ణం అనే మాట **"వర్గం"**ను సూచిస్తే, జాతి అనేది **"కులం"**ను సూచిస్తుంది. ఇంగ్లీష్‌లో చెప్పుకోవాలంటే **"క్లాస్", "కాస్ట్"** అన్నమాట. జాతులు పెరుగుతూ,తరుగుతూ వస్తున్నప్పటికీ, వర్ణాలు మాత్రం నాలుగు గానే ఉండిపోయాయి. ఏదేమైనప్పటికీ, చాతుర్వర్ణ వ్యవస్థను ఎవరు – ఎప్పుడూ సృష్టించినప్పటికీ, అది ఎలా రూపాంతరం చెందినప్పటికీ, ఒక విషయం మాత్రం వాస్తవం. అది ఒక సామాజిక అవసరాన్ని, బాధ్యతను నిర్వహించింది. అందువల్ల ఎవరు కూడా తాము ఫలానా కులంలో పుట్టామని బాధపడాల్సిన అవసరం లేదు. గర్వపడాల్సిన అవసరమూ లేదు. ఒక కులంలో పుట్టినందుకు వేరే కులం వారిని తక్కువగా కాని, ఎక్కువగా కాని చూడాల్సిన అవసమూ లేదు. బ్రాహ్మణుల విషయానికొస్తే, వారు సమాజంల దైవ చింతనను పెంచాలని, సమాజ హితం కోరే **"పురోహితులు"**గా వుండాలనీ, ఒకనాటి వ్యవస్థ నిర్దేశించింది. సమాజం వారికి అప్పగించిన బాధ్యతను చాలా కాలంపాటు, బ్రాహ్మణులు సక్రమంగా నిర్వహించారు కూడా. కాలానుగుణంగా, సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా, బ్రాహ్మణులు కూడా మార్పులకు లోనుకాక తప్పలేదు. **ఒకటి మాత్రం వాస్తవం. బ్రాహ్మణులు కులవ్యవస్థకు కారకులు కాదు. వారు కుల వ్యవస్థను పెంచి పోషించిందీ లేదు. సమాజం అవసరాల నేపథ్యంలో అదే సమాజం సృష్టించుకున్నవే ఇవన్నీ.**

**"బ్రాహ్మణులు"** అనే మాట **"బ్రహ్మన్"** అనే పదం నుంచి వచ్చింది. **బ్రాహ్మణ్ అంటే "యజ్ఞం"** అనే అర్థం కూడా ఉంది. అంటే యజ్ఞాలు చేసేవారు బ్రాహ్మణులని చెప్పుకోవచ్చు. అలానే **"బ్రహ్మ"** అంటే వేదం అని. జ్ఞానం అని, వీటి నుంచే బ్రాహ్మణ శబ్దం వచ్చిందని కూడా అంటారు. అంటే వేదాధ్యయనం చేసినవాడు. ఆత్మజ్ఞానం తెలిసినవాడే బ్రాహ్మణుడని అర్థం. బ్రాహ్మణ స్త్రీ యందు బ్రాహ్మణ పురుషుడి వలన జన్మించి, తదుపరి, జాతి, కులం, వృత్తి, స్వాధ్యాయం, జ్ఞానాల వల్ల బ్రాహ్మణుడిగా పిలువబడతాడు. తాను నిరంతరం చదువుకుంటూ ఉండడం, శిష్యులకు బోధించడం, యజ్ఞాలు చేయడం, యజమానులతో చేయించడం, దానాలు ఇవ్వడం, తీసుకోవడం బ్రామ్మణులు చేయాల్సిన పని, ఒకానొక రోజుల్లో బ్రాహ్మణులకు బ్రాహ్మణ–క్షత్రియ గుణాలుండేవి కాని, ఆ తరువాత, వారు తమ క్షత్రియ గుణాలను పూర్తిగా వదలి, పాలన, యంత్రాంగం, పురోహితాల వైపు దృష్టి మరల్చారు. బ్రాహ్మణులకు అనాది నుంచీ సమాజంలోని ఇతరుల నుంచి ఎంతో గౌర ప్రపత్తులు లభించేవి. ప్రతి గ్రామంలోనూ ఆ గ్రామ పరిపాలన, సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కొరకు పనిచేసే **"పంచప్రధానుల"**లో కనీసం ఒకరిద్దరు బ్రాహ్మణులుండేవారు. అదే నేటి గ్రామ పంచాయతీ వ్యవస్థ ఐంది.సుమతి శకం ప్రకారం, ఒక ప్రదేశం గ్రామం అనిపించుకోవాలంటే, దానికి ఉండాల్సిన ప్రాథమిక లక్ష్యాలలో వూళ్లో బ్రాహ్మణుడు ఉండడం కూడా ఒకటి. సమాజాన్ని **మార్క్సిస్టు కోణంలో** నిశితంగా పరిశీలన చేసిన చరిత్రకారుడు **కోశాంబి** తన గ్రంథంలో, బ్రాహ్మణులు సమాజానికి చేసిన సేవకు గుర్తింపుగా గొప్ప యోగ్యతా పత్రం ఇచ్చారు. ఆర్య, ఆదిమ వాసుల పున: కలయికవల్ల ఏర్పడిన కులంగా బ్రాహ్మణులను అభివర్ణించి, ప్రాచీన పవిత్ర గ్రంథాలలో లభ్యమైన వాటిని భద్రపరిచింది

మిగతా ప్రక్క పేజీలో . . .

**7వ పేజీ తరువాయి . . .**

వారేనని, దాని విలువ అపారమని పేర్కొన్నారు.

బ్రాహ్మణ వంశంలో పుట్టిన వారందరూ బ్రాహ్మణులు కాలేరు. వారిలో ఉపనయనాది సంస్కారాలు, వైదిక కర్మలు లేని వారిని **"మాత్రులు"** అని, వైదికాచారాలు పాటిస్తూ శాంత స్వభావులైన వారిని **"బ్రాహ్మణులు"** అని, బ్రాహ్మణోచితమైన షట్ కర్మలను ఆచరించే వారిని **"శ్రోత్రియులు"** అని, నాలుగు వేదాలను అధ్యయనం చేసిన వారిని, విద్వాంసులను **"అనూచానులు"** అని, ఇంద్రియాలను తమ వశంలో ఉంచుకున్న వారిని **"భ్రూణులు"** అని. ఎప్పుడూ ఆశ్రమంలోనో, అరణ్యంలోనో ఉండే వారిని **"ఋషి కల్పులు"** అని, రేతస్కలనం లేక సత్యప్రజ్ఞులైన వారిని **"ఋషులు"** అని, సంపూర్ణ తత్వజ్ఞానం కలవారిని **"మునులు"** అని అంటారు.

అఖండ భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో బ్రాహ్మణులు విస్తరించి ఉన్నారు. ఉత్తర భారతంలో పంచ గౌడులుగా, దక్షిణ భారతంలో పంచ ద్రావిడులుగా పిలువబడే బ్రాహ్మణులు, భారతావనికి ఆవల ఉన్న దేశాలలోనూ వున్నారు. నేపాల్‌లో **"బహున్"**లుగా, మయన్మార్‌లో **"పొన్న"**లుగా, వివిధ పేర్లతో బ్రాహ్మణులు ఉన్నారు.దక్షిణాది బ్రాహ్మణులలో **"స్మార్తుల"**ని,**"వైష్ణవు"**లని, "మధ్వులు"ని మూడు ప్రధానమైన విభాగాలు వున్నాయి. వింధ్య పర్వతమనకు దక్షిణాన వున్న బ్రాహ్మణులలో తెలుగు వారికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. వీరిని **తెలుగు బ్రాహ్మణులుంటారు. వీరిలో స్మార్తులు అత్యధికులు మధ్వుల సంఖ్య పరిమితం.** తెలుగు **స్మార్త బ్రాహ్మణులలో ప్రధానమైన తెగలు పది వరకూ ఉన్నాయి. వారిని, తెలగాన్యులు, మురికినాడు, వెలనాడు, కాసలనాడు, కరణ కమ్మలు, వేగినాడు, తోద్రనాడు, ఔదమనాడు, కోనసముద్ర ద్రావిడులు, ఆరామ ద్రావిడులు అని పిలుస్తారు. ఈ పది తెగలవారు కూడా వైదికులే. స్మార్తులలో ఒక విభాగం, వైదికులత మరో విభాగం వారిని నియోగులంటారు.**

వేద వేదాంగ విహితమై పౌరోహిత్యకార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజంలో అందరూ తమ తమ జన్మానుసారం చేయదగిన కులపరమైన సంస్కార నిర్వహణకు మంత్ర సహితమైన కర్మ కాండలలో తోడ్పడుతూ,ప్రజాసేవకు అంకితమవుతున్న వారిని **"వైదికులు"** అంటారు. వీరు వేద విద్యాభ్యాసం, వేద విద్య ప్రచారం, వేద విద్యానుగతమైన యజ్ఞకార్యాదుల నిర్వహణలో నిమగ్నమవుతూ ఉంటారు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా వీరిలో పలువురు వర్తమాన కాలంలో వివిధ ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నారు ఇంతకూ ఏ వేదం చదివిన వారిని వైదికులని పిలవాలి? **ఏక వేద పాఠకులను వైదికులని, ఒకటి మించి ఎక్కువ చదివితే, ద్వివేదులని, త్రివేదులని, చతుర్వేదులని పిలుస్తున్నారు. ఒకప్పుడు ప్రజ్ఞాపాటవాలకు లభించిన ఈ బిరుదులు ఇప్పుడు ఇంటిపేర్లుగా మారిపోయాయి.**

వైదికుల నుండి విడిపోయి, ప్రత్యేక శాఖగా ఏర్పడినవారు **"నియోగులు".** వారిలో, ఆరువేల, నందవరీక, కరణకమ్మ, వెలనాటి, తెలగాణ్య, ద్రావిడ, కరణాలు, శిష్టకరణాలు, కాసలనాటి, పాకలనాటి నియోగులని రకరకాల ఉపశాఖలవారున్నారు. **నియోగులనే పదానికి అర్థం- కరణీకం, మంత్రి పదవి లాంటి లౌకిక కార్యాలలో రాజులచే వినియోగించబడిన వారని నియోగులు సంప్రదాయ బ్రాహ్మణులు కారనే వాదన కూడా ఉంది.** కొందరి దృష్టిలో సంప్రదాయ బ్రాహ్మణుంటే వైదిక కార్యాలు చేసే వైదికులు మాత్రమేనని, పౌరోహిత్యం వృత్తిగా కాకుండా, లౌకిక ఉద్యోగాల మీద ఆధారపడిన వారే నియోగులు. వీరిలో ఆరువేల నియోగులది పెద్ద ఉపశాఖ ఐదే, వీరు ఆరువేల గ్రామాలకు చెందినవారో, ఆరువేల గ్రామాలకు నియోగించబడినవారో అనే విషయం ఇదమిద్దంగా తేలలేదు. శతాబ్దాల క్రితం ఆంధ్రదేశాన్నిపాలించిన రాజులు పరిపాలనా సౌలభ్యం కొరకు రాష్ట్రాన్ని పలు చిన్న ప్రాంతాలుగా విభజించారు. నియోగులలో చాలా శాఖలు లేదా విభాగాలు ప్రాథమికంగా ప్రాంతాల ఆధారంగా రూపొందినవే. కాకతీయులు పరిపాలనా కాలంలో , **ఆరువేల మంది బ్రాహ్మణులను, స్థానిక గ్రామాలకు చెందిన రికార్డుల నిర్వహణ కొరకు గ్రామాధికారులుగా, గ్రామ కరణాలుగా నియోగించి నందువల్ల, వారికి ఆరువేల నియోగులన్న పేరొచ్చిందంటారు.** అంతవరకూ యుద్ధాలలో కూడా పాల్గొన్న బ్రాహ్మణులు పాలనా రంగంలోకి వచ్చారు. మరో కథనం ప్రకారం, **మహాభారతాన్ని ఆంధ్రీకరించిన నన్నయ్య కాలానికి తరువాత, తిక్కన కాలానికి ముందు నియోగి బ్రాహ్మణుల తెగ ఏర్పడి వుండవచ్చు.** వేంగీ చాళుక్యుల కాలంలో బ్రాహ్మణుల చరిత్ర గొప్ప మలుపు తిరిగింది. అంత వరకు, వేద పఠనానికి, పురోహితానికి మాత్రమే పరిమితమైన బ్రాహ్మణులు, మంత్రాంగ, మంత్రిత్వ నిర్వహణలకు పూనుకున్నారు. బహుశా ఎప్పటి నుంచి వైదిక, నియోగి శాఖలు ఏర్పడి ఉండవచ్చు.మొత్తం మీద బ్రాహ్మణులలో నియోగి శాఖ ఎలా ఏర్పడిందనే అంశంపై చాలా కథలు ప్రచారంలో ఉన్నాయి. వేటిలో ఏది నిజమో, ఏవి కావో మరింత పరిశోధనలు చేయాల్సి ఉంటుంది.

వైదికులైనా, నియోగులైనా, తమ పని తాము చేసుకుని పోతున్న బ్రాహ్మణులను, తమ బ్రతుకేదో తాము బ్రతుకుతున్న బ్రాహ్మణులను చీటికీ, మాటికీ వేలెత్తి చూపుతూ వారేదో తప్పు చేశారని చరిత్ర వక్రీకరించి మాట్లాడడం ఎంతవరకు సబబు?

ఒకనాడు సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి తమ శాయశక్తులా కృషి చేసిన బ్రాహ్మణుల పరిస్థితి, గతులు రోజు-రోజుకూ క్షీణించి పోతున్నాయి. క్రిస్టియన్ మిషనరీల రాకతో, అంతకు ముందు ముస్లింల పాలనలో, ప్రారంభమైన బ్రాహ్మణ వ్యతిరేకత, బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో బలపడి, స్వతంత్ర భారతదేశంలో పతాక దశకు చేరుకుంది. దశాబ్దం క్రితం మండల కమీషన్ నివేదికతో ఆ వ్యతిరేకత వేళ్లూనుకుని పోయింది. బ్రిటీష్ పాలనలో

మిగతా ప్రక్క పేజీలో . . .

8వ పేజీ తరువాయి . . .

బ్రాహ్మణులను ఇబ్బందులకు గురిచేయడం యాదృచ్ఛికంగా జరిగిందేమీ కాదు. **భారతదేశ సామాజిక వ్యవస్థలో బ్రాహ్మణుల పాత్ర ఎంత ప్రాముఖ్యమైందో బ్రిటీష్ వారికి మొదట్లోనే అవగతమైంది. పవిత్రమైన సాంస్కృతిక సాంప్రదాయిక బవబంధాల నేపథ్యంలో దేశ రనపజలను ఐక్యంగా సమ్మైంగా మలవడంలో కీలక పాత్ర పోషిస్తున్న బ్రాహ్మణులను కట్టడి చేయాలన్న ఆలోచన ఆంగ్లేయులకు కలగడం సహజం,విభజించి పాలించు అనే సంస్కృతిని అనుసరించే బ్రిటీష్ ప్రభుత్వం భారత సమాజాన్ని విడదీయాలంటే, మొదలు బ్రాహ్మణులను ద్వైతీయాలని భావించింది.** అలనాడు ఆ ప్రభుత్వం అనుసరించిన విధానాన్నే స్వతంత్ర భాతదేశంలో మండల్ కమీషన్ అనుసరించింది. చదువుకున్న బ్రాహ్మణుల మూలాన, భారతదేశంలో తమ గుత్తాధిపత్యానికి ప్రమాదం ఉందని భావించింది. బ్రిటీష్ ప్రభుత్వం జాతీయోధ్యమంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణులు పాల్గొనడమే కాకుండా నాయికత్వం వహించడం వారి అనుమానాన్ని మరింత ధృఢపరిచింది.

అనాదిగా వస్తున్న సాంప్రదాయాలకు అనుగుణంగా, పౌరాణిక – ఐతిహాసిక కథనాల ప్రకారం, చాతుర్వర్ణ వ్యవస్థలో అత్యున్నతమైంది బ్రాహ్మణ్యం. బ్రాహ్మణులంటే బ్రహ్మజ్ఞానం కలవారని, అదొక సామాజిక వర్గం, హైందవ మతంలో, ఆచారంలో, ఒక భాగం, అగ్రకులంగా, అగ్ర వర్ణంగా బ్రాహ్మణులకు వైదిక కాలం నుంచి కూడా ఒక ప్రత్యేకత సంతరించుకుంటూ వస్తోంది. భారతీయ మనస్మృతి ప్రకారం క్షత్రియులు (యోధులు, చట్టం అమలు, పరిపాలకులు), బ్రాహ్మణులు (పండితులు, ఉపాధ్యాయులు, అగ్నిపూజారులు), వైశ్యులు (వ్యవసాయదారులు, వ్యాపారులు, బ్యాంకర్లు), శూద్రులు (సేవకులు), అనే నాలుగు వర్ణాలు లేదా తరగతులు ఉన్నాయి. నాలుగు వర్ణాలుగా అనాది నుండి విభజన జరిగిన వాటిలో మొదటిది బ్రాహ్మణులు కాగా, మిగిలి మూడింటినీ, క్షత్రియులని, వైశ్యులని, శూద్రులనీ పిలవడం మొదలుపెట్టారు. అగ్ర కులంగా, అగ్ర వర్ణంగా బ్రాహ్మణులకు దక్కిన ప్రత్యేక హోదా నాటి నుంచీ నేటిదాకా ఒక విధంగా కొనసాగుతూనే ఉంది. వాళ్ల గొప్పతనానికి, ఆధిపత్యానికి, ఇప్పటికీ గౌరవం లభిస్తున్నప్పటికీ, అనాదిగా వారికి దక్కిన హక్కుల విషయంలో మాత్రం అడుగడుగునా కోతలు ఎప్పటి నుంచో మొదలైంది. ఇతర కులాల వారు, వర్ణాల వారూ చేయలేని అనేక పనులను, వైదిక కర్మకాండలను చేయగల సామర్థ్యం కేవలం ఒక్క బ్రాహ్మణులకే నేటికి వుందనడంలో అతిశయోక్తి లేదు. ఒక విధంగా చెప్పుకోవాలంటే జ్ఞాన సముపార్జన విషయంలో వీరితో పోటీ పడి నెగ్గుకొస్తున్నప్పటికీ, సాంప్రదాయిక వైదిక విద్యా సముపార్జన మాత్రం ఇంకా వీరి అధీనంలోనే చాలా వరకు ఉందనాలి. వాళ్లకు సంఘంలో ఉన్న గౌరవం వల్లనైతేనేమి, సంప్రదాయకంగా వారికి లభిస్తున్న విద్య వల్ల నైతేనేమి, బ్రాహ్మణులు మత పరమైన వ్యవహారాలనే కాకుండా లౌకిక వ్యవహారాలను కూడా చక్కదిద్దే స్థాయికి ఎదిగారు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం బ్రాహ్మణుల ప్రధాన కర్తవ్యం సమాజోన్నతికి పాటు పడటం నిరంతరం జ్ఞానార్జన చేస్తే, వేదాలలో ప్రావీణ్యం కలవారై, సత్యనిరతిని, ధర్మవత్తనను సమాజానికి బోధిస్తూ సమాజ అభ్యున్నతికి పాటుపడాలి. దైవ విశ్వాసాన్ని, శక్తిని పెంపొందించి సమాజాన్ని ఉత్తమ మార్గంలో నడపడం వలన వారికి సమాజంలో సముచిత గౌరవడం లభిస్తోంది. వారు వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత వంటి వేద – పౌరాణిక ఆధ్యాత్మిక సంబంధ విషయాలపై చక్కటి అవగాహన కలిగి ఉంటారు.

qu²VŸDTÏ qT **"విప్ర"** (ప్రేరణ), లేదా **"ద్విజ"** (రెండు సార్లు జన్మించిన) అని కూడా పిలుస్తారు. ఆధునిక వాడుక భాషలో అందరూ **"బ్రాహ్మణులు"** అయినప్పటికి ప్రాంతీయ మత ఆచార సాంప్రదాయ వ్యవహారాలు – వేద పాఠశాలల (శాఖలు) వలన వారు వివిధ ఉపకులాల వారీగా విభజించబడ్డారు. బ్రాహ్మణులు సంప్రదాయబద్దంగా ఆలయం పూజారులు అయినప్పటికీ, అందరూ బ్రాహ్మణులు అగ్ని (హోత్ర) పూజారులు కారు. ఇటీవలి కాలంలో కొద్ది మంది బ్రాహ్మణులు మాత్రమే వేద విద్య నేర్చుకోవడం చేస్తున్నారు. మరికొందరు పౌరోహిత్య విధులు నిర్వర్తిస్తున్నారు. పురాతన భారత సామాజిక నిర్మాణం పతనం కారణంగా, వివిధ వృత్తులో, ఉద్యోగాలలో బ్రాహ్మణులు కూడా తమ అవకాశాలు వెతుక్కుంటున్నారు. ప్రపచంలోని ఇతర ప్రాంతాలకు బ్రాహ్మణుల వలసలు కూడా సాగుతున్నాయి.

రామాయణ కాలం నాటి బ్రాహ్మణులు బాహ్యేంద్రియాలను, అంతరేంద్రియాలను, జయించారు. పరులను వంచించాలనే దురాచారానికి దూరంగా ఉండేవారు. ఎటువంటి అనాచారానికి లోనుకాకుండా, సత్యాన్నే పలుకుతూ, భగవత్ కథలనే వల్లించి కాలయాపన చేస్తూ, యజ్ఞయాగాదులను నిర్వహిస్తూ, నిర్మల బుద్ధితో ఉండేవారు. వేదాల్లో చెప్పిన కర్మ కార్యాలను నెరవేరుస్తూ, అడిగిన వారికి లేదనకుండా శక్తి కొలది దాన ధర్మాలు చేస్తూండేవారు. అరంగాల (శిక్ష – వ్యాకరణం – చందస్సు – నిరుక్తం – జ్యోతిష్యం – కల్పం) వేదాధ్యయనం చేయడం వారికి నిత్యకృత్యం. పెద్ద మనసుతో పుణ్య కార్యాలను చేస్తూ, దేవర్షులతో, మహర్షులతో సమానంగా, సూర్య చంద్రుల తేజస్సుతో, వర్చస్సుతో భగవధ్యానం చేస్తూ, సదాచార సంపన్నులై మెలగుతుండేవారు. అలాంటి వారు ఇప్పటికీ పలువురు ఉన్నారు. కాకపోతే ఆధునిక రాజకీయ, సామాజిక మార్పులకు, ఆర్థిక ఇబ్బందులకు అణుగుణంగా ఆ సంఖ్య తగ్గుతూ వచ్చింది. **బ్రాహ్మణులను ద్విజాతులని, వేదపడంగ పారగోత్తములని, అహితాగ్నులని, సహస్రదులని, మహామతులని, సత్య వచస్కులని, మిమకర మిత్ర తేజులని, ఋషులని ఆంధ్రవాల్మీకి రామాయణ గ్రంథ కర్త వావిలికొలను సుబ్బారావు పోల్చారు.** వారినే,

మిగతా 11వ పేజీలో . . .

9వ పేజీ తరువాయి . . .

హృష్ఠమానసులని, శాస్త్రచింతన పరాయణులని, స్వస్వతుష్టులని, త్యాగశీలురని, భూరి సంచయులని వర్ణించారు. తన రామాయణంలో తమ వర్ణానికి, ఆశ్రమానికి, శాస్త్రోక్తమైన విహిత కర్మ ఏదో, దానినే బ్రాహ్మణులు శ్రద్ధతో ఆచరిస్తూ, విద్యా దానంలో, అధ్యయనంలో ఉత్తములై, వశ్యేంద్రులై, .ఇతమనస్కులై, దానాలకి పాత్రులై ఉండేవారు.

రాజకీయంగా అధికారం మరో అగ్ర వర్ణం వారైన క్షత్రియుల చేతుల్లో ఉన్నప్పటికీ, అమాత్యులుగా రాజులకు సలహాలనిచ్చే బాధ్యతను హక్కను వారే కలిగి ఉండడం కూడా అనాదిగా వస్తోంది. ఆంగ్లేయుల పాలనలో, బ్రాహ్మణులు, మేధ పరమైన తమ ఆదిపత్య నాయకత్వాన్ని పదిలంగా కాపడుకున్నారు. వారి ఆధిపత్యం తొలి నాళ్లలో, ఆంగ్లేయుల ప్రభుత్వంలో ప్రాముఖ్యత సంతరించుకున్న ఉద్యోగాలలో పనిచేయడం ప్రారంభమై, జాతీయోధ్యమంలో కీలక నాయకత్వం చేపట్టడం దాకా పోయింది. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత కూడా వారి ఆధిపత్యం కొనసాగింది చాలా రోజుల వరకు. అధికారంలో ఉన్న భాతత జాతీయ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు పొందడంలోను, కేంద్ర ప్రభుత్వంలో ప్రధాన భూమిక పోషించడంలోను బ్రాహ్మణులే మందుండేవారు. వీరి ఈ ఎదుగుదలను సహించలేని కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా **దక్షిణాది, బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమాలు మొదలయ్యాయి కాకపోతే, ఆ ఉద్యమాల ప్రభావం వారి హక్కులను హరించడం వరకే పరిమితమైనాయి తప్ప, పూజారులుగా, అర్చకులుగా, వేద పండితులుగా కర్మకాండలు నిర్వహించేవారిగా, సంబంధిత కార్యక్రమాల నిర్వాహకులుగా కొనసాగే విషయంలో పెద్ద నష్టం జరగలేదు.వివాహాలలో,అంత్యక్రియలలో,ఇతర పూజా పునస్కారాలలో వారు లేకుండా వ్యవహారం నడపడం కష్టమే ఇప్పటికీ, క్రమేపీ, వీటికే పరిమితమై పోవడంతో, గతంలో మాదిరి రాజకీయంగా కాని, సామాజికంగా కాని, ఆర్థింకంగా కాని ఎదుగుదలకు నోచుకోలేక, బీదరికంలోకి అడుగుపెట్టాల్సిన పరిస్థితి ఎదురైంది. చాలా మందికి. దీనికి తోడు బ్రాహ్మణులకు వ్యతిరేకంగా అనుదినం చోటు చేసుకుంటున్న పరిణామాలు కూడా వారిని కడు ఇబ్బందులకు గురి చేయసాగింది.**

బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో, జాతీయోద్యమంలో కీలక పాత్ర వహించిన బ్రాహ్మణుల నుంచి ఎదురైన సవాళ్లను అధిగమించడానికి, ఒక వైపున సైద్ధాంతికంగా వారికి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తూ, మరో వైపున బ్రాహ్మణేతర అగ్ర కులాల వారిని, బ్రాహ్మణులతో సమానంగా పరిగణించబడాలన్న డిమాండుతో తెరపైకి తేవడం జరిగింది. ఆ తరువాత కాలంలో అదే పద్ధతిని ముస్లింల విషయంలో కూడా అవలంభించింది. బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశం చరిత్రను తిరగరాసే ప్రయత్నంలో, బ్రాహ్మణులను, ఇతర వారికి వ్యతిరేకులుగా, పీడించే వారిగా, దుర్మార్గులుగా చిత్రించే ప్రయత్నం కూడా చేసింది. భారత సమాజాన్ని అభివృద్ధి పరచడంలో బ్రాహ్మణులు వహించిన పాత్రను తక్కువ చేసి చూపడం జరిగింది. ఇదంతా కావాలనే చేసింది నాటి ప్రభుత్వం. ఆ ప్రయత్నాలే ఆ తరువాత స్వతంత్ర భారతదేశంలో కూడా మరో రూపంలో కొనసాగాయనవచ్చు.

సమాజాన్ని ఐక్యంగా, సమైక్యంగా ఉంచడానికి బ్రాహ్మణులు అనాదిగా చేసుకుంటూ వస్తున్న అవిరళ కృషిని, మరుగు పరిచి, బ్రాహ్మణ వ్యతిరేకతను ప్రోత్సహించింది నాటి బ్రిటీష్ ప్రభుత్వం. ఆ వ్యతిరేకతే దరిమిలా కొనసాగి, అరవై ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో మరింత బలపడి, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో, బ్రాహ్మణులను అణగదొక్కే స్థాయికి తీసుకుపోయింది. వాస్తవానికి శతాబ్దాల కాలంగా బ్రాహ్మణ, బ్రాహ్మణేతరులు కలివిడిగా, అభివృద్ధి చేసిన సామాజిక, రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. ఒకరిని మరొకరు దూషించుకునే స్థితికి చేరుకుందిప్పుడు. ఈ మార్పుల వల్ల వర్ణాశ్రమ ధర్మాలకు బదులుగా కులాల ప్రాధాన్యత వచ్చింది. రాజకీయ, సామాజిక, మతపర, సాంస్కృతిక వ్యవహారాలలో కులాల ప్రస్తావన లేకుండా ఏదీ జరగలేని స్థితికి చేరుకున్నాం. బ్రాహ్మణ వ్యతిరేకత చివరకు కులాల వ్యతిరేకతకు దారితీసింది. ఒక కులం వారు, మరో కులాన్ని దూషించే పరిస్థితులొచ్చాచి. అగ్ర కులాలని, వెనుబడిన కులాలని, దళితులని బేధాలొచ్చాయి. బ్రాహ్మణ ద్వేషం బాగా ప్రబలిపోయింది.

చివరకు జరిగిందేంటి? **ఆర్థికంగా బ్రాహ్మణులు బాగా చితికి పోయారు. వ్యయసాయం మీద, భూమి మీద ఆధారపడిన బ్రాహ్మణులు, చట్టాల పుణ్యామా అని ఆ రకమైన ఉపాధిని కోల్పోయారు. ఉన్న భూమి వ్యవసాయ భూపరిమితి చట్టం క్రింద ప్రభుత్వానికి పోయింది. రోజు గడపడం కష్టమైంది. ఒకనాటి పౌరోహిత్యం. పూజారి జీవితం, ఆయుర్వేద వైద్యం బ్రాహ్మణుల బ్రతుకు తెరువుగా కొనసాగడం కష్టమై పోయింది. వీటికి ఒక నాడు లభించిన గౌరవ మర్యాదలు కూడా కరువైపోయాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బ్రాహ్మణుల స్థితిగతులపై అధ్యయనం చేసిన ఒక సంస్థ పలు ఆసక్తికరమైన నిజాలను వెలుగులోనికి తెచ్చింది. రాష్ట్రంలోని దాదాపు పురోహితులందరూ దారిద్ర్యరేఖకు దిగువన వున్నవారేనట. సుమారు 55 శాతం మంది బ్రాహ్మణులు జాతీయ సగటు వ్యక్తిగత ఆదాయం కంటే తక్కువగా, దారిద్ర్య రేఖకు దిగువగా జీవనం సాగిస్తున్నారు. అనాదిగా ఆచారంగా వస్తున్న వారి దుస్తుల విషయం కాని, పిలకజుట్టు కాని, ఆచార వ్యవహారలు కాని, బ్రాహ్మణులను హేళనకు గురిచేస్తున్నాయని అధ్యయనంలో తేలింది. రిజర్వేషన్లు, దిగజారుతున్న ర్థిక స్తోమత, వారిని లౌకిక ఉద్యోగాలకు దూరం చేసింది. పాఠశాలలో, కళాశాలలో చదుకునే బ్రాహ్మణుల సంఖ్య దిన దినం తగ్గసాగింది. 5-18 సంవత్సరాల వయసున్న బ్రాహ్మణ బాల బాలికలలో సుమారు 44 శాతం మంది ప్రాథమిక స్థాయిలో, మరో 36 శాతం మంది హయ్యం సెకండరీ స్థాయిలో పాఠశాల విద్యకు స్వస్తి చెపుతున్నారు. బ్రాహ్మణేతరుల ఆదాయంతో పోల్చి చూస్తే, నూటి తొంభై శాతం మంది ఆదాయం చాలా తక్కువ. అనాథ బ్రాహ్మణుల శాతం అఖిల భారత సాధారణ కేటగరీ సగటు**

మిగతా ప్రక్క పేజీలో . . .

11వ పేజీ తరువాయి . . .

**కంటే చాలా ఎక్కువ. ఇంటర్మీడియట్ స్థాయి దాటి చదువు కొనసాగించేవారు దాదాపు లేనట్లే!**

కడు బీదరికంతో అల్లలాడిపోతున్న పలువురు బ్రాహ్మణులు, పల్లెల నుంచి పట్టణాలకు ఉపాధి కొరకు వలసిపోయే పరిస్థితులొచ్చాయి. చేతికందిన పని వెతుక్కుంటున్నారు. మొదట్లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడిపోవచ్చని భావించారు. న్యాయవాద వృత్తిలోనో, వైద్య వృత్తిలోనో చేరుదామని కలలు కన్నారు. అదీ అందని ద్రాక్ష పండే అయింది. రిజర్వేషన్ల మూలానా వారికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరక కుండా పోయాయి. ప్రైవేట్‌గా ఏదన్నా చేసుకుందామంటే ఆర్థిక స్థోమత అడ్డొచ్చింది. చివరకు గృహ సంబంధమైన చాకిరీ చేసే వివిధ వృత్తులలో స్థిరపడి పోవాల్సి వచ్చింది. బ్రాహ్మణులలో నిరుద్యోగ శాతం దాదాపు 75 మేరకు చేరుకుంది. ఆ మధ్యన అమెరికా దేశానికి చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్, బ్రాహ్మణులకు సంబంధించి ఒక ఆసక్తికరమైన కథనాన్ని ప్రచురించింది. **ఒకనాడు ప్రత్యేక హక్కులు కల వర్గంగా భావించబడిన బ్రాహ్మణులు, రారాజుల కనుసన్నలలో జీవనం సాగించిన బ్రాహ్మణులు, గత కొన్ని దశాబ్దాలుగా, భారత ప్రభుత్వ రిజర్వేషన్ చట్టాల మూలంగా, కనీ వినీ ఎరుగని కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆ జర్నల్ పేర్కొంది.** జాతీయ ఆర్థిక జీవన స్రవంతిలో బ్రాహ్మణుల భాగస్వామ్యం లేకుండా పోతోందని కూడా రాసింది. ఒక నాడు ఇండియన్ సివిల్ సర్వీసులలోను, ఆ తరువాత ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల అధికార స్వామ్యంలోను కీలకమైన స్థానాలలో ఉన్న బ్రాహ్మణులను, రిజర్వేషన్లు, వాటికి దూరం చేశాయని కూడా జర్నల్ రాసింది. చివరకు రైల్వే కూలీలుగా, రిక్షా కార్మికులుగా, సులభ శౌచాలయ నిర్వాహకులుగా కూడా పనిచేస్తున్నారు పలువురు బ్రాహ్మణులు.

ఎప్పుడో వేల ఏళ్ల క్రితం అప్పటి బ్రాహ్మణులు ఏదో చేశారన్న నెపంతో, ఈ తరం బ్రాహ్మణులను ఇలా ఇబ్బందులకు గురి చేయడం భావ్యమా? దోపిడీ చేసిన వారు, దోపిడీకి గురైన వారు అంతరించిపోయారు. ఇప్పుడున్నది సమసమాజం. అందరూ భారత రాజ్యాంగ కింద సమాన హక్కులు కలవారే అంటున్నాం. అలాంటప్పుడు, సమాజంలోని ఒక వర్గం వారిని బ్రాహ్మణులన్న కారణాన చిన్న చూపు చూడడం సమంజసమా ప్రత్యేక హక్కులు కావాలని వారనడం లేదు. అడగడమూ లేదు. **తమను అందరితో సమానంగా చూడమనే అడుగుతున్నారు. ఆర్థికంగా చితికిపోయిన తాము కూడా వెనుకబడిన వర్గాల వారిమే అంటున్నారు. అందరితో పాటు వారినీ సమానంగా చూడడం సమాజం కర్తవ్యం.**

**సమర్పణ: బ్రాహ్మణ యువ కేంద్రం, హైదరాబాద్.**


**చందాదారులకు గమనిక:** ప్రతినెలా **20వతేదీలోగా** మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందకపోతే మాకు మీ చందానెంబరు తెలుపుతూ యస్.యం.యస్.పంపిన తిరిగి మరోపత్రిక పంపగలం. -సంపాదకులు

# ఇస్లాం తొలి ప్రవక్త శివుడు




**అయోధ్య: హిందువులు భక్తిగా కొలిచే శివుడే ఇస్లాం తొలి ప్రవక్త. ఈ మాటలన్నది ఏ హిందువో కాదు, యూపిలోని ఇమైత్ ఉలేమాకు చెందిన ముస్లిం మత గురువు ముఫ్తీ మహ్మద్ ఇల్యాస్.** అదీ హిందువులు రామజన్మభూమిగా భావించే అయోధ్యలో, ఫిబ్రవరి 27న బలరామ్‌పూర్‌లో జమాయిత్ ఉలేమా సంస్థ నిర్వహించనున్న మత సామరస్య సదస్సుకు మద్దతు కూడగట్టేందుకు ఇల్యాస్ బృందం ఫిబ్రవరి 19వ తేదీన అయోధ్యలో పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇస్లాంకు శివుడే తొలి ప్రవక్త అన్న ఆయన సనాతన ధర్మాన్ని పాటించే ముస్లింలు శివపార్వతులను తమ సృష్టికర్తలుగా భావించడానికి సందేహించకూడదని సూచించారు. అలాగే, హిందుస్థాన్‌లో నివసించేవారంతా హిందువులేనన్న ఆరెస్సెస్ భావజాలంతో ఆయన ఏకీభవించారు. **"జపాన్ వాసులు జపనీయులు, అమెరికా ప్రజలు అమెరికన్లు అయినపుడు హిందుస్థానీలను హిందువులుగా వ్యవహరించడంలో తప్పేముంది?"** అని ఆయన ప్రశ్నించారు. **"భారతదేశాన్ని హిందూదేశంగా ప్రకటించడాన్ని మేం వ్యతిరేకించట్లేదు"** అని ముఫ్తీ మహ్మద్ ఇల్యాస్ స్పష్టం చేశారు. అయితే, దేశంలోని పలువురు ముస్లిం మత పెద్దలు మాత్రం ఆయన మాటలను కొట్టిపారేస్తున్నారు. **"ఇస్లాం మొదటి ప్రవక్త ఆదాము (ఆడం), చివరి ప్రవక్త మహ్మద్ అని మనకందరికి తెలుసు. వారిలో కొందరి గురించి దివ్య ఖురాన్ పేర్కొంది. కాని ఇస్లాం తొలి ప్రవక్త శివుడేనని చెప్పేందుకు ఖురాన్‌లో ఎలాంటి ఆధారాలూ లేవు"** అని లఖ్‌నవ్‌లోని ఐషాబాఘ్ ఈద్గాహ్ ప్రధాన మత గురువు మౌలానా ఖలీద్ రషీద్ అన్నారు. అవి **ముఫ్తీ మహ్మద్ వ్యక్తి గత అభిప్రాయాలని ఖలీద్ స్పష్టం చేశారు.** మరోవైపు యూపీ బీజేపి చీఫ్ లక్ష్మీకాంత్ బాజ్‌పాయ్ కూడా అవి ముఫ్తీ మహ్మద్ వ్యక్తిగత అభిప్రాయాలని పేర్కొన్నారు.

## మతమూలాలను తెలుసుకోవాలి



**"నేను మహమ్మదీయుడను కాను. నిజం చెప్పాలంటే నిజం చెప్పాలంటే నేను కాశ్మీర్‌లోని సారస్వత పండిత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన హిందువును. కొన్ని తరాల క్రితం మేమంతా ఇస్లాంలోకి మతమార్పిడి చేయబడ్డాం. కాబట్టి మేము మహమ్మదీయు లుగా పరిగణించబడుతున్నాము." ఫరూక్ అబ్దుల్లా ఉవాచ.** ఇది ముమ్మాటికీ యథార్థం. క్రీ.శ.700 సంవత్సరాలకు ముందు ఆ మతం పుట్టనే లేదు. అప్పుడంతా హిందువులే మతం మార్చబడిన క్రైస్తవులు, ముస్లిములు చాలామంది తమ వెనుకటి పూర్వీకుల మూలాలను తెలుసుకోవాలి. **సేకరణ: సాయి రామానంద స్వామి, ప్రకాశం జిల్లా (జాగృతి 21-7-2014)**






# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.



**చూ**డుము! నదీప్రవాహమున కొట్టుకొని పోవుచున్న పడవలు ఎల్లవేళలా కలసి ఉండవు కదా! తల్లీ! ఈ పదునాలుగు సంవత్సర కాలమూ అరక్షణము వలె గడచి పోవును. నీవు దు:ఖమును విడిచి, నేను వనములకు పోవుటకు అనుజ్ఞ ఇమ్ము. నీవటుల చేసిన నేను వనమున సుఖముగ నుండగలను అని కౌసల్య పాదములకు నమస్కరించెను.

రాముణ్ణి లేవనెత్తి ఒడిలో కూర్చోబెట్టుకుని, ఆశ్మీ:పూర్వకంగా నాయనా! నీవు నడుచు వేళ, కూర్చుండు వేళ, నిద్రించు వేళ, అన్ని వేళలా గంధర్వ సహితులైన సర్వదేవతలూ, బ్రహ్మ విష్ణు శివాదులూ నిన్ను సర్వదా కాపాడుదురు గాక – యని పలుమారులు పలుకుచు కౌసల్య రాముణ్ణి హృదయానికి హత్తుకుని వీడ్కోలు పలికినది.

కౌసల్య రాముల సంభాషణము గనిన లక్ష్మణుడు అశ్రుపూరిత నయనుడై – అగ్రజా – అరణ్యవాసములో నీ సేవ చేయుటకు నన్ను అనుగ్రహింపుము. కాకున్న నేనిచటనే ప్రాణములను విడిచెదను. నాపై ఇంచుక దయచూపుము అని బేలయై అడుగంగనే – అట్లే రమ్ము. ఆలసింపక బయలుదేరుము. అనుచు సీతను సమాధాన పరచుటకు సీతా మందిరమున కేగెను.

సుస్మిత హృదయ మందారిని యగు సీత పతి రాకను గ్రహించి, సువర్ణ కలశముతో జలమును తెచ్చి రామపాదములను కడిగినది. నాధా! ఉదయముననే ఎచటకేగిరి? సేవాపరివారమూ, శ్వేతఛత్రము, రాజోచిత కిరీటభూషణాదులు లేక వచ్చియుంటి రేల? మంగళ వాయిద్యఘోష లేకుండినది. అమాత్య, సామంతులతో రావలసిన మీరు సామాన్యుని వలె రాగల్గుటకు కారణమేమి? ఆమె ప్రశ్నపై ప్రశ్నలు పరంపరగా వేయుచుండుట గని, రాముడు చిరునగవు నొలుకుచూ, కళ్యాణీ మా తండ్రిగారు నాకు దండకారణ్యము అను పెను రాజ్యము నిచ్చినారు. ఆ అరణ్య రాజ్యమున కేగుచున్నాను. నీవు మా తల్లికడ నుంటూ సేవలు చేయుచుండుము. సీతా! నేనిది పరిహాసము కొరకు చెప్పుటలేదు. అనగా – సీత చకితురాలై, మహాత్ములగు మీ తండ్రిగారు నీకు వనరాజ్య మేల నొసంగిరి. ఆకస్మిక మార్పుకు కారణమేమి యని ప్రశ్నించగా, రాముడు మందహాసముతో మా తండ్రిగారు మా పినతల్లి కైకేయికి వరము లిచ్చిన కారణమున భరతునకు ఈ రాజ్యము, నాకు వనవాసము అనుగ్రహించిరి. కైకేయి తల్లి నాకు పద్నాలుగేండ్లు వనవాసమును వరముగా కోరినది. నాపై అపారమగు దయ, అనురాగ వాత్సల్యములు గల మహారాజు తన వరములను సత్యము చేయుటకై నేను అంగీకరించవలసి వచ్చినది. కావున సీతా – నేను వెంటనే కానల కేగవలెను. నీవెటువంటి విఘ్నము నూ కలిగింపవలదు అని తెలుపగనే, రాఘవా! నేనును వనమునకు వచ్చెదను. ముందు నేను నడచెదను, నా వెనుక మీరు రండు. నన్ను విడిచి తాము వెడలుట ఉచితము కాదు అనుసరికి–


ప్రియభామినీ! వ్యాఘ్రాది క్రూరమృగములున్న అడవికి నిన్నెటుల కొనిపోగలను. పైగా అచట నరమాంస భక్షకులగు రాక్షసులుందురు. నలుదిక్కులా సింహ వ్యాఘ్ర ఖడ్గమృగములుండును. అచట తినుటకు పులుపు చేదు గల ఫలములే ఉండును. ఏవియు భుజింపనలవి కాని ఫలములే లభించగలవు. అట్టి ఫలములు కూడా ఎల్ల సమయములందునూ లభింపవు. అడవి నందు జన సంచారము అరుదైనందున ఎల్లెడల గడ్డి కప్పబడి యుండి మిట్ట పల్లములు తెలియకుండా దారి రాయి రప్పలతో నిండి యుండును. పైగా ముళ్లతో నిండియుండును. ఒక వేళ నడిచే మార్గము కనిపించినను కంకరరాళ్లు, పొదలు, బిలములు, గుహలు మార్గమధ్యమున ఉండును. కీచురాళ్ల రొదలు, బాధించు అడవి ఈగలు మెండుగా ఉంటూ సుఖయానమునకు అడ్డు తగులుచుండును. అడవులైనందున చలి, ఎండ, వడగాలి మిక్కుటముగా బాధించును. నీవు ఇంటి వద్దనే సుఖముగా నుండగలవు. రాక్షసాదుల భయంకర రూపములు నిన్ను భయపెట్టగలవు. అచిరకాలముననే నేను వనవాసము పూర్తిచేసుకుని వచ్చెదను. నీవు దిగులు పడవలదు అని రామచంద్రుడు బుజ్జగించగా సీత దు:ఖితయవుతూ,ఒక్కింత కించుక వహించి నాధా! మీరు ధర్మజ్ఞులు, దయాసముద్రులు, వాత్సల్య పూరితులు, నేను మీ అనన్య భక్తురాలను,దోషరహితను.మీ ధర్మపత్నియైన నన్ను ఇక్కడే వదిలి పోవలెనన్న మనసు ఎటుల కలిగినది. ఇది మీకుచిత్తమా? మీ సన్నిధి నుండగా క్రూరమృగములు, రాక్షస గణములు నన్నెటుల బాధించగలవు? మీరు భుజించిన తరువాత మిగిలిన ఫలమూలాదులనే అమృత ప్రాయముగా భుజించగలను. వానితోనే సంతుష్టురాలనై ఆనందముగా గడుపగలను. మీరు శయనించు కుశ, గరికలే నాకు పట్టు పాన్పులు కాగలవు. ఎటువంటి సందేహము వలదు. నా వలన మీకేకష్టము కలుగదు. మీ కార్యమునకు నేను అనుకూలముగా నుండగలను. అదియును గాక నా జాతకమున పతితో వనవాసము చేయుదువు అని ఓ జ్యోతిష్కుడు చెప్పియున్నాడు. ఆ శాస్త్రవేత్త వాక్కులు సత్యములు కాగలవు! మరి యెకమాట ఎందరో బ్రాహ్మణులు చెప్పు గాధ, సీత తోడు లేకుండా రాముడు వనవాసమున కేగునా సర్వ విధాల మీకు తోడు నీడనై ఉండెదను. లేదంటిరా మిమ్ము విడిచి నేను ప్రాణాలతో నిలువలేను అని చెప్పగనే

రామునికి సీతాదేవి ధృఢనిర్ణయం యెరుక అయినది. అయితే సీతా వెంటనే సిద్ధము కమ్ము. నీ సమస్తాభరణములు, హారములూ గురుపత్నియైన అరుంధతికిచ్చి వేయుము. మన ధనమంతయు బ్రాహ్మణులకు యిచ్చి బయలుదేరుదము అనుచు, లక్ష్మణుని ద్వారా బ్రాహ్మణులను పిలిపించి, తమ వద్ద కల ధనమును, గోవులను, విశేష ధనరాశులను ఒసగెను. రాముడు చెప్పినట్లే సీత తన ఆభరణములను అరుంధతీదేవి కొసగెను. తన తల్లి కౌసల్యను సేవించు దాసదాసీ గణమునకు, అంత:పురవాసులకూ, పురవాసులకూ ధనధాన్యములొసగెను.

లక్ష్మణుడు తన తల్లియైన సుమిత్రను కౌసల్యకు అప్పగించి, ధనుర్ధారియై సీతారాముల ఎదుట నిలిచెను. అనంతరం ఆ

మిగతా ప్రక్క పేజీలో . . .

మూర్ఖులు ప్రశంసించే సందర్భంలో వివేకులు కేవలం ఆమోదిస్తారు.



**13వ పేజీ తరువాయి . . .**

13వ పేజీ తరువాయి . . .

ముగ్గురూ దశరథుని మందిరమున కేగిరి. కర్ణకుండలాది ఆభరణములూ, పట్టుపీతాంబరములు వదిలిననూ, అనంతతేజోమయుడై, వేవేల మన్మధుల దివ్య కాంతితో, కాలి మార్గమున నడచుచు దశరథుడున్న మందిరమునకు సతీ, అనుజునితో చేరెను.

అలా నిరాడంబరముగా నారవస్త్రములను ధరించి, సీతా లక్ష్మణులతో శ్రీరాముడు పుర వీధిని నడచుచు వచ్చుచున్న రాముని జూచి పురవాసులు దు:ఖితులై, తమలో తామిట్లు సంభాషించుకొనుచుండిరి – కామ వశుడైన దశరథుడు ఒక స్త్రీ కైకేయి కారణంగా సత్యసంధుడూ, సుందరుడైన తన పుత్రుణ్ణి అడవుల విడిచిపెట్టదలచినాడు. సత్యసంధత యెక్కడ ఉన్నది? కైకేయి యింత దుర్మార్గురాలైట్లయినది. సత్యవాది, ప్రియదర్శనుడగు రామునికెందుకు అరణ్యవాసమేల విధించినది. అంత క్రూరకర్మురాలగుటకు కారణ మేమై ఉండును. తెలియుటలేదు. సీత పాదచారియై వెడలుచున్నది. ఆమె యెపుడైనా బయటకు వచ్చి ఎరుగునా? పురుషుల కంటపడెనా, కావున సోదరులారా! మన మిక్కడ ఉండుట తగదు. మనమూ సీతారామలక్ష్మణులేగుచున్న అడవులకే పోవుదము, రాముణ్ణి చూడుడు, గజాశ్వములనధిరోహింపకయే పాదచారియై పోవుచున్నాడు. కైకేయి అనే పేరుగల రాక్షసి అందరి నాశనమునకూ పుట్టినది. ఇంతటి దుష్కరమును చూస్తూ మనమేమి చేయగలము. దైవగతి ప్రబలము. పురుష ప్రయత్నము దానిముందు దుర్బలము. ఇలా పరి పరి విధముల దు:ఖిస్తూన్న పౌరులను గని, వారి మధ్యనున్న వామదేవుడను ఋషిపుంగవుడు జూచి మీరెవ్వరూ రాముని గూర్చి గానీ, సీతను గూర్చి గాని శోకింపవలదు. సత్యము చెప్పెదను వినుడు! రాముడు సాక్షాత్తూ ఆదినారాయణుడగు మహావిష్ణువు, ఈ సీత యోగమాయగా ఖ్యాతిచెందిన శ్రీమహాలక్ష్మి. లక్ష్మణుడను పేరుగల ఇతడు సాక్షాత్తూ ఆదిశేషుడు. భగవానుడగు పురుషోత్తముడే మత్స, కూర్మ, వరాహాది రూపములతో అవతరించిన దివ్యపురుషుడు.

ఈతడే రజోగుణ యుక్తుడై విశ్వసృష్టి గావించు బ్రహ్మ సత్యగుణ విశిష్ఠుడై త్రిలోక రక్షకుడగు విష్ణు భగవానుడు. అట్లే కల్పాంతమున తమోగుణమందు జగత్ప్రళయం కావించు రుద్రుడగుచున్నాడు. పూర్వకాలమున ఈ రాఘవుడే మత్స్యరూపము ధరించి తన భక్తుడగు వైవశ్వత మనువును నావపై నెక్కించి ప్రళయకాలమును రక్షించినాడు. సాగర మదన సమయమున మందరాచలం పాతాళము వైపు పోవుచుండగా, ఈ రఘురాముడే కూర్మరూపము ధరించి, దానిని ఉద్ధరించి వెన్నున నిలిచినాడు. ప్రళయ కాలమున భూగోళము రసాతలముకు బోవగా ఇతడు సూకర రూపుడై భూమిని తన కోరపైనిడి ధరను పైకి తెచ్చినాడు. హిరణ్యకశిపుని శిక్షించి, ప్రహ్లాదుణ్ణి రక్షించుటకూ నరసింహరూపమున తన నఖములతో హిరణ్యకశిపుణ్ణి చీల్చి వేసినాడు. ఇంద్రుడు రాజభ్రష్టుడు కాగా, అతిథి ఈతణ్ణే ప్రార్థించినది. ఆ ప్రార్థనను మన్నించి, వామన రూపము దాల్చి యాచనాపూర్వకముగా ఇంద్ర రాజ్యమును తిరిగి ఇచ్చివేసినాడు. భూమికి భారముగా పరిణమించిన దుష్ట క్షత్రియ గణముల్ను నాశనమొనర్చుటకు ఇతడే భృగుకుమారుడగు పరశురాముడైనాడు. ఈ ఇన్ని మహోన్నత కార్యములను నెరవేర్చిన జగత్ప్రభువు ఇతడే! ఇతడే రామునిగా అవతరించినాడు. ఇపుడితడు రావణాది కోట్ల రాక్షసులను హతమార్చమన్నాడు. రావణుడి మరణము మానవుడైన రాముని చేతిలో ఉన్నది.

దశరథమహారాజు పూర్వజన్మమున విష్ణు భగవానునికై తపస్సు చేసి తనకు పుత్రుడై జన్మించమని కోరియున్నందున ఇతడు దశరథ పుత్రుడై జన్మించెను. ఆహాత్ముడగు విష్ణుమూర్తే రాముడు. ఇప్పుడీతడు రావణుని సంహారార్థమై లక్ష్మణ సహితునిగా నేడు వనముల కేగుచున్నాడు. ఈ సీత యోగమాయ. వీరు అడవులకేగుటకు దశరథ మహారాజు గానీ, కైకేయి గానీ ఈషణ్మాత్రమూ కారణభూతులు కారు. నిన్నటి దినముననే నారదుడు రాముణ్ణి దైత్యులను భూభారము తొలగించమని ప్రార్థించ వచ్చినాడు!


అపుడు రాముడే తాను స్వయముగా అడవులకేగుదునని మాట యిచ్చినాడు. కావున అమాయక పౌరులారా! చింతించవలదు. ఈ లోకమున నిత్యమూ రామనామము జపించువారు మృత్యువుకు సహితమూ భయపడరు.

ఇలాంటప్పుడు రామునికి దు:ఖము కలుగుననెడి శంఖ ఎందుకు? కలియుగమున ఒక్క రామనామమే ముక్తిని కలిగించును. వేరెట్టి ఉపాయమున కలుగదు. జగత్ప్రభువు యగు ఈ ప్రభువు భక్తులకు గుణగానము ప్రసాదించుటకు, రావణ సంహారము కావించుటకు మాయామానుష వేషముతో ఈ విశ్వమున లీలలు గావించుచున్నాడు. అదియునుంగాక దశరథుని మనోరథము నెరవేర్చుటకునూ ఇతడు మానవ శరీరము ధరించియున్నాడని వామదేవుడు వివరించి, వారినందరినీ సమాధానపరిచినాడు. వారందరూ శంఖను వీడి శ్రీరాముని స్మరింపసాగిరి.

అనుదినమూ సీతారాముల రహస్యమును స్మరణం చేయువారికి శ్రీరాముని యెడల ధృఢభక్తి కలుగును. మీరందరునూ శ్రీరాముని అధికంగా ప్రేమించువారు కావున ఈ రహస్యమును శ్రీరాముని సుగుణాసాకార స్వరూపమును ఎరిగించితిని. మీరు దీనిని గుప్తముగా నుంచుడు అనుచూ వామదేవుడు అ్చటనుంచి వెడలిపోయెను. శ్రీరామునిపై అచంచలమైన ప్రేమ కలవారందరూ ఆయన్ను పరమాత్మగా గుర్తించిరి.

సీతాలక్ష్మణ సహితుడై శ్రీరాముడు దశరథుడున్న మందిరమును ప్రవేశించెను. కైకేయితో – తల్లీ! మీ ఆజ్ఞానుసారము మేము వనముల కేగుటకు సిద్ధమై వచ్చితిమి. మమ్ములను తండ్రిగారు వెంటనే ఆజ్ఞాపింతురుగాక అనగానే కైకేయి సీతారామ లక్ష్మణులకు నారచీర దుస్తులనిచ్చెను. రామలక్ష్మణులు ఆ నార వస్త్రములను ధరించెను. సీతెట్లు ధరించవలెనో తెలియక సిగ్గుపడుతుండగా, అంతట రాముడు ఆమె ధరించిన వస్త్రముపైననే ఆ నార వస్త్రమును చుట్టబెట్టెను. ఇది చూసిన రాణివాస స్త్రీలు భోరున ధు:ఖించిరి. వశిష్టుడు రోదనమును గని దుష్టులారా! నీవు రాముని వనవాసమును కదా కోరినది. మరి సీతకు కూడా నరవస్త్రముల నిచ్చిన కారణమేమి? పతివ్రతమైన సీత భక్తివశమున రాముని వెంట పోదలచిన సమస్తాభరణములతో బాటు దివ్య వస్రస్తములను ధరించి వెడలునుగాక, రాముని వనవాస దు:ఖమును దూరము చేయుచు ఆనందింప చేయుగాక.అని సరళశాంత స్వభావుడైన వశిష్టుడాగ్రహోదగ్రుడై పలికెను.

**మిగతా వచ్చే సంచికలో . . .**



# మన్మథనామ ఉగాది ఫలితాలు


విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

## జాతి, నీతి, సైన్య, సిరిసంపదలు మహోజ్జ్వలముగా మందాకిని (గెలాక్సి) వరకు వ్యాపింపచేసే "మన్మధనామ సంవత్సరం"


మనోమథనమే మన్మథము. పెరుగంతా వ్యాపించియున్న వెన్న మథించినప్పుడు ఒకచోటికి వచ్చినట్లు జాతి మేధవి వర్గము మనస్సులను మథించి సిరిసందలను వెలికితీయును. మన్మథ అనగానే స్త్రీ, పురుషుల కామానికి అధిష్ఠాన దేవత అని అందరి భావ ము. ఆ కామములనగా మనస్సును మథించే కామము మరొకటి లేదు. కామమనగా ఏ కోరిక ఐనను కామమే. ఈ సంవత్సరము ప్రారంభము మార్చి 20 2015 శుక్రవారం అపరాహ్ణము మ.3.08 ని॥లకు ప్రారంభమగును. అప్పుడు కర్కాటక లగ్నమున్నది. లగ్నములో గురుడు ఉచ్చలో ఉన్నాడు. ఆ గురుడు విశేష దృష్టితో మీనమును చూస్తున్నాడు. మీనములో రవి, కేతు, చంద్ర, కుజులు ఉన్నారు. చంద్రునికి గురువుకు పరివర్తనయోగమున్నది. ఆ మీనము ఈ సంవత్సర ప్రారంభలగ్నమునకు నవమ స్థానము భాగ్యస్థానము, ధర్మస్థానము. అందువలన ఆ విషయము అద్భుతముగా వికసించును. శుక్రుడు అప్పుడు ఉచ్చస్థితిని వదిలినవాడు అందువలన సైన్యవ్యవహారములకు అధిపతి ఐన కుజుడు మిత్రుడైనరవిచంద్రులతో కూడి ఉచ్చస్థితిలో ఉన్న గురువుచే చూడబడుచున్నాడు. కనుక సైన్యం మిక్కిలి బలవత్తరమగును. గురువు విశేష శుభగ్రహము అందువలన ధర్మస్థానము బాగుగా ఉండును. కనుక ప్రజలలో ధార్మిక బుద్ధి, నైతిక స్వభావము ఎక్కువగును. సంవత్సర జన్మలగ్నమైన కర్కాటకమునకు ద్వితీయ స్థానము సింహము ధనస్థానము తదధిపతి రవి ఉచ్చున్ముఖుడై భాగ్యస్థానమున ఉండుటవలన జాతి భాగ్యము ఎక్కువగును. కుజుడు పంచమాధిపతి అయి శుభుడై దశమాధిపతి అయి భాగ్యస్థానమున ఉండుటవలన సైన్య సంపద గొప్పగా పెరుగును. ఈ మన్మథ నామ సంవత్సరము సంవత్సర, పరివత్సర, ఇడావత్స, అనువత్సర, ఇదవత్సర అను యుగపంచకములో అనువత్సరమునకు చెందినది. అందువలన ఈ సంవత్సరము ధాన్యదానము విశేష ఫలమిచ్చును. కాబట్టి ఈ సంవత్సరము ప్రతివారును అడపాదడపా కందిపప్పు, శెనగపప్పు, మినపప్పు, పెసరపప్పు, నువ్వులు, ఉలవలు, బియ్యము మొదలగు ధాన్యములను ప్రత్యక్షముగా అర్హులైన బ్రాహ్మణులకు దానమిచ్చుచున్నచో మంచి ఫలితములు ప్రత్యక్షముగా అనుభవములోనికి వచ్చును. ఆషాఢము అధికమాసము, చైత్ర శుద్ధ పూర్ణిమ దినము చంద్రగ్రహణము ఇవి ప్రధానాంశములు. తక్కినవి పంచాగములలో ఉండును. ప్రతివారును అడపాదడపా కందిపప్పు, శెనగపప్పు, మినపప్పు, పెసరపప్పు, నువ్వులు, ఉలవలు, బియ్యము మొదలగు ధాన్యములను ప్రత్యక్షముగా అర్హులను బ్రాహ్మణులకుదానమిచ్చుచున్నచో మంచి ఫలితములు ప్రత్యక్షముగా అనుభవములోనికి వచ్చును. ఆషాఢము అధికమాసము, చైత్ర శుద్ధ పూర్ణిమ దినము చంద్రగ్రహణము ఇవి ప్రధానాంశములు.


బ్రాహ్మణులచే నిర్వహించబడుతున్న
A to Z కన్సల్‌టెన్సీ
వివాహాది శుభకార్యాలకు కళ్యాణమండప
వసతి,రూములు,భజంత్రీలు,పురోహితడు,లైటింగ్‌తో
ఏర్పాటు చేయబడును.
'బ్రాహ్మణ కేటరింగ్ మాప్రత్యేకత
ఆర్గనైజర్: శ్రీమతి వసుంధర,
W/o వి.యస్.గిరిబాబు,ద్వారకాతిరుమల,
పశ్చిమగోదావరిజిల్లా,సెల్:9177123988,9391372225.


యాదగిరిగుట్టలో బ్రాహ్మణ నిత్యాన్నదానసత్రం

వైకుంఠ ద్వారం వద్ద, యాదగిరిగుట్ట
నల్గొండ జిల్లా.

"అన్నిదానముల కెల్లా అన్నదానం మిన్న"
అన్నంరాజు జనార్ధనరావు
శ్రీలక్ష్మీనరసింహ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు
సెల్:9603145946,
9652468130.
అన్నదానికి సహకరించండి!

ధారా వాహికం



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి

**664.**

| గ్రహం | ముఖ్యమైన దేవతా పూజ |
|---|---|
| చంద్రుడు | విష్ణుపూజ |
| కుజుడు | ఆంజనేయపూజ |
| బుధుడు | దుర్గాపూజ |
| బృహస్పతి | విష్ణుపూజ |
| శుక్రుడు | మహాలక్ష్మి పూజ |
| శని | ఆంజనేయపూజ |
| రాహువు | విష్ణుపూజ |
| కేతువు | గణపతిపూజ |

**665.**శ్రీ కృష్ణుని పూజిస్తూ **"ఓం నమో భగవతే వాసుదేవాయ"**ద్వార శాక్షరీ జపం చేయువారికి కాలసర్పయోగదోషం నివారించబడుతుంది. (621 వివరాలు పరిశీలించేది.)

**666.**పంచమ భావంలో రాహువున్ననూ, పంచమాధిపతితో రాహువు దృష్టిచేత ఇంజనీరగును. పంచమ, దశమ భావాలతో శుక్రునకు సంబంధమున్ననూ; కుజుడు, శని బలవంతులై దశమభావంలో వుండుట లేదా దశమాధిపతితో కూడిననూ; దశమభావం, దశమాధిపతి సింహ రాశితో సంబంధమున్ననూ; పంచమాధిపతికి కుజ, శని దృష్టివున్ననూ; దశమ భావం లేక దశమ రాశిలో బుధ, గురు, శుక్ర, శని గ్రహాల సంబంధమున్ననూ జాతకుడు ఇంజనీరగు అవకాశమున్నది. (288 విషయాన్ని పరిశీలించుము).

**667.**అశ్వత్థ వృక్షాన్ని రావి చెట్టని, పిప్పల అని అంటారు. **"అశ్వత్థ రూప భగవాన్ విష్ణుదేవ న సంశయ:"** అన్నారు పెద్దలు. మైత్రేయ మహర్షి శిష్యుడైన విదురుడు భూలోకానికి రావిచెట్టును తెచ్చాడు. ఈ వృక్షం త్రిమూర్తులతో సమానమన్నారు ఋషులు. (54,108,219,520, 529 విషయాలను పరిశీలించాలి.

**"అజ్ఞానమే అవివేకానికి మూలం"**

**668.**__దృష్టిదోష నివారణ__ : ఆదివారం రోజున నల్ల ఉమ్మెత్త వేరును చేతికి కట్టాలి. నీళ్లలో తులసీదళాలు, మిరియాల పొడి కలిపి యింట్లో చల్లాలి. గాయత్రీ జపం హనుమాన్ చాలీసా, రామరక్షాకవచ స్తోత్రము పారాయణంచేయుట వలన దృష్టిదోషం నివారణగును. ఉప్పు లేక నిమ్మ కాయను దిగదుడిచి బయట పారవేయవలెను. అపరిచితులతో, పరిచ యమైన వారితో వీలైనంత వరకు ఎక్కువసేపు చూపులు కలుప రాదు.

**669.**కలత (క్షోభము), ఆసక్తి, చింత, కామం, క్రోధము,లోభము, మోహం, మదం, అహంకారం, గర్వము, మమత్వం(అభిమా నం), ద్వేషము మొదలైన మనోవ్యాధులతో మనస్సు వికలమై పోతుంది. వ్యాధితో కూడిన మనస్సు జీవుని అధోగతివైపు లాగుతుంది. క్రమమైన పద్ధతిలో మనస్సును మలచుకొని సరి యైన మార్గంలో సంచరించాలి. చైతన్యవంతమైన మనిషిగా బ్రతకాలి.

**670.**సరియైన రత్నము, అసలైన రుద్రాక్షలు ధరించుట చేత గ్రహాలనుకూలత కలిగి ఆయురారోగ్యాలను పొందవచ్చు.

**671.** పంచమ భావంలో, మిథున, కన్య, మకర, కుంభ రాశు లలో శని వుంటే దత్త పుత్ర యోగం కల్గును.

**672.**ధనం, లాభం, శుభం, సుఖము కలుగుటకు ఆవును పూజించి, అరటిపండ్లు పెట్టండి.

**673.**ఆత్మస్థైర్యం కొరకు స్థిరత్వము కొరకు సూర్యుని ప్రార్థిస్తూ, ఆదిత్య హృదయం పారాయణ చేయండి. కార్యసాధన.

**674.**హరిద్వార్‌లో స్నానం చేయుట వలన పుండరీక యజ్ఞ ఫలితం లభిస్తుంది. అక్కడ ఒకరాత్రి నిద్రించిన వారికి వేయి గోవులు దానం చేసిన పుణ్యం వస్తుంది. **(పద్మపురాణం)**

**675.**__పంచ మహాపాతకములు__ :బంగారమును దొంగలించుట, సురాపానము,బ్రహ్మహత్య,గురుపత్నినికోరుట,యిలాంటి గుణా లున్న వారితో స్నేహం.

**676.**__పంచామృతాలు__ :ఉదకము, పాలు, పెరుగు, నెయ్యి, తేనె.

**677.**__అష్టైశ్వర్యములు__:దాసీజనము, భృత్యులు, పుత్రులు, మిత్రు లు, మిత్రులు, బంధువులు, వాహనములు, ధనము, ధాన్యము.

**678.**__షడ్రసములు__ : ఉప్పు, పులుపు, తీపి, కారము, చేదు, వగరు.**"ప్రతి మనిషి గుండెలో భక్తి బీజము నాటాలి"**

**679.**__పచగంగలు__ : కావేరి, తుంగభద్ర, కృష్ణవేణి, గోదావరి, భాగీరథి.

**680.**ప్రతి రోజు ఉద.గం. 8-24ని.ల నుండి ఉద.గం.8-48 వరకు, మధ్యాహ్నము గం.12-48ని.ల నుండి గం.1-12 ని.ల వరకు తిథి, వార, నక్షత్రములతో పనిలేని మంచి కాలము.

**681.**తనకు జన్మనిచ్చిన తల్లి, పాలకుని భార్య, అన్నభార్య, గురుపత్ని, భార్యను కన్నతల్లి కన్నతల్లితో సమానం.

**682.**జన్మనిచ్చి తండ్రి, ఉపనయనము చేసినవారు, విద్యచెప్పిన వారు, ఆపదలో ఆదుకున్నవారు, ఆపదనుండి రక్షించిన వారు కన్న తండ్రితో సమానులు.

మిగతా వచ్చే సంచికలో . . .

# యజుష శాఖలు

– శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ, బెంగళూరు.

*శ్లో॥ వ్యాసాయ విష్ణురూపాయ। వ్యాసరూపాయ విష్ణవే॥*
*నమోవైబ్రహ్మనిధయే। వాసిష్ఠాయ నమోనమః॥*

*శ్రీమద్విరాద్పురుషుని ముఖపద్మం నుండి జనించిన బ్రాహ్మణ్యం ఒక మహావృక్షము (బ్రాహ్మణోస్య ముఖమాసీత్ – యజుర్వేదం 31-11) వంటిది. ఆ మహావృక్షానికి వేళ్ళు నిత్యానుష్ఠానమైన సంధ్యాది విధులు కాగా, కొమ్మలు వేద శాఖలనియు, ఆకులు ధర్మకర్మములనియు చెప్పబడుచున్నవి. ఆ బ్రాహ్మణ్య* **మహావృక్షములోనొక కొమ్మయే యాజుష శాఖ. ఆ కొమ్మలోని రెండు రెమ్మలు కృష్ణ యజుర్వేదము, శుక్ల యజుర్వేదములు.**

ప్రజాపతియైన బ్రహ్మదేవుని వదనాంబుజము నుండి వెలువడినవే వేదములు. వేదమంటే జ్ఞానమని యర్థం. వేముదు అనగా దేవుడు. ఆ దేవతా పరమైన మంత్ర తంత్రాల జ్ఞానమునిచ్చే తొలి చదువులు యీ వేదములు

ఆ వేదములు ఆవిర్భవించినపుడు అవిభాజ్యమైన అనంత రాశిగా నుండెడివట! అందుచేనవి అందరికీ సులభగ్రాహ్యముగా నుండుడిది గాదట! ఉదాత్తానుగాత్త స్వరితాలతో కూడుకొని వున్న అనేక వేల **'ఋక్కులను"** కేవలం ఒక్కరే వినికిడి ద్వారా నేర్చి తరువాత తరాలకు అందివ్వడం సాధ్యమయ్యేది కాదు. ఈ సంక్లిష్టతను గమనించిన పూజ్యశ్రీ వ్యాసమహర్షి ఆవేదరాశిని నాల్గుభాగము లొనరించెను. **అవి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము అథర్వణ వేదము. ఇట్టి విభజన గావించుట వలననే వారు వేద వ్యాసులని పేరుకెక్కారు.**

**ఋగ్వేదంలో భగవంతుని ప్రార్థనలు (ఋక్కులు) అనేక వేల కొద్దీ మంత్రరూపంలోనున్నాయి.**

**యజుర్వేదము పై మంత్రాలతో దైవారాధన చేయు విధానము వివరించుచున్నది.**

**సామవేదము నాదలోలుడైన పరమాత్ముని తన గానామృతముతో అర్చిస్తున్నది.**

**అథర్వణ వేదము సమస్త లౌకిక విద్యలకు నిధి వంటిది –**

**పై విధంగా వేద విభజన గావించిన పిమ్మట శ్రీవాసుల వారు, ఋగ్వేదాన్ని పైలమహర్షికి, యజుర్వేదాన్ని వైశంపాయన మహర్షికి, సామవేదాన్ని జెమినీ మహర్షికి, అథర్వణ వేదాన్ని సుమంత మహర్షికి ప్రబోధించి లోకవ్యాప్తం చేయమన్నారు.**

వారును ఆ వేద విభాగాలను అత్యంత శ్రద్దాసక్తులతో నేర్చి, వీటిని కూడా ఒక్కరే నేర్చి, కంఠస్థం చేసి, జ్ఞప్తియందుంచుకొని, వ్యాప్తి చేయడం అంత సులభసాధ్యంకాదని యెంచి, ఒక్కొక్క వేద భాగాన్ని మరికొన్ని విభాగములుగా జేసి, ఆయా విభాగాన్ని ఆయా శాఖలవారు నేర్చునట్లు చేసి, గురుని యానతి మేరకు లోకవ్యాప్తం గావించారు.

ఆ ప్రకారముగా ఆయా శాఖల వారు నిర్దిష్టంగా, నిరంతరంగా, నిరాటంకంగా, తమ తమ శాఖలకు సంబంధించిన వేద విద్యను సస్వరంగా సుస్వరంతో నేరుస్తూ, శిష్య పరపరగా బోధిస్తూ, వ్యాప్తి చేస్తూ, పరిరక్షిస్తున్నారు.

వ్యాకరణ భాష్యకారుడైన పతంజలి మమర్షి –
**ఋగ్వేదం ఇరవై ఒక్క శాఖలనీ, యజుర్వేదం నూటొక్క శాఖలనీ, సామవేదం వెయ్యి శాఖలనీ, అథర్వణ వేదం తొమ్మిది శాఖలనీ విభజించినారు.**

కానీ నేడిన్ని శాఖలు లేవు. ఎన్నో కనుమరుగైపోగా కొన్ని శాఖలు మాత్రమే మిగిలియున్నాయి.

ఈ విధంగా యేర్పడినవే యజుర్వేదానికి సంబంధించిన యాజుషశాఖలు. యజము అనగా **"యజ్ఞము".** దేవతలను హవిర్దానంతో నారాధించే ప్రక్రియయే యజ్ఞము. ఈ యజ్ఞయాగాదుల గురించి వాని నిర్వహణవిధానం గురించి వివరించి చెప్పునది **"యజస్సు'.** ఆ యజుస్సులన్నీ కలిసి ఒక వేదముగా నేర్పడినదే **"యజుర్వేద"**మైనది.

స్థావర, జంగమ జగత్తులో ప్రతి అంశానికీ ఒక అధిష్ఠాన దైవముంటుంది. నదులు, వనాలు, గిరులు మున్నగువాటికి కూడా దివ్య దేహాల దేవతాస్వరూపాలుంటాయి. అలాగే ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వణ వేదాలకూ దేవతామూర్తులున్నాయి. ఆయా వేదాలలోని లక్షణాలు ఆయా మూర్తుల్లో గోచరిస్తాయి.

***శ్లో॥ అజాస్య: పీత। వర్ణస్స్యాత్। యజుర్వేదోక్ష సూత్రధృత్॥***
***వామే కులశ ప్రాణిస్తు। భూతిదో మంగళ ప్రద:॥***

యజుర్వేద దేవతామూర్తి మేక ముఖము కలదూ, పసుపు పచ్చనిరంగుతో, అక్షమాలను ధరించి, ఎడమచేతియందు వజ్రాయుధమును ధరించి, ఐశ్వర్యమును, శుభమును ప్రసాదించుచుండును.

**ఈ యజుర్వేదము కృష్ణ యజుర్వేదమనీ, శుక్ల యజుర్వేదమనీ రెండు ప్రధాన శాఖలుగా లోకమున వర్థిల్లినది.**

**అందులోనూ కృష్ణయజుర్వేదము బ్రహ్మసంప్రదాయ పద్ధతిలోనూ, శుక్లయజుర్వేదము ఆదిత్య సంప్రదాయ పద్ధతిలోనూ విస్తరిల్లినది.**

పై రెండు సంప్రదాయాలు రావడం వెనుర నొక యైతిహ్యమున్నది. వైశంపాయనుడు, తాను వేదవ్యాసుని యొద్ద నేర్చిన యజుర్వేదాన్ని తన వెయ్యి మంది శిష్యులకు బోధించెను. అంత మంది శిష్యులలోను ప్రముఖుడు యాజ్ఞవల్క్యుడు. అతడు మిక్కిలి ప్రతిభాశాలి. అతని జ్ఞాపకశక్తి, శాస్త్రపరిజ్ఞాన శక్తి, వాదనాపటిమ నిరుపమానములైనవి. అయితే చిన్ననాటి నుండి స్వతంత్ర ప్రవృత్తి కలవాడు.

ఒకానొక సందర్భమున, ఒకానొక కారణంగా తన

మిగతా ప్రక్క పేజీలో . . .

17వ పేజీ తరువాయి . . .

గురువైన వైశాంపాయనునితో విభేదించాడట! దానితో పట్టరాని కోపమొచ్చి గురువుగారు, **"నీలాంటి పొగరుబోతైన శిష్యుడు నాకక్కరలేదు. నేను బోధించిన విద్యనంతటినీ యిక్కడికిక్కడే కక్కి పొమ్మ"**ని ఆజ్ఞాపించాట!

అభిమానధనుడైన ఆ శిష్యుడును అంతే ఆవేశముతో తాను నేర్చిన విద్యనంతటినీ అక్కడికిక్కడే అగ్నికణాల రూపంలో కక్కివేసి వెళ్ళిపోయాడట!

ఈ ఘటననంతటనీ ఆ సమయాల అక్కడయున్న వైశంపాయనుని మరొక శిష్యుడైన శాకల్యమహాముని యొక్క శిష్యులు తిత్తిరి పక్షులు (తీతువుపిట్ట) రూపంలో అత్యంత విలువయైన ఆ వేదవమనాన్ని ఆరగించారట!

అటు పిమ్మట వారి ద్వారా ఆ యజుర్వేదం లోకంలో వ్యాప్తికి వచ్చినది. అందులచే అది **"తైత్తిరీయం"**గా పేరుకెక్కినది.

అలా కాకుండా తిత్తిరి అను పేరుగలనొక మహర్షి ద్వారా ప్రచారమునకు వచ్చినదనియు అందులచే అది **"తైత్తిరీయ"**మైనదని మరికొందరి కథనము.

కృష్ణద్వైపాయనుడైన వ్యాసమహర్షి శిష్యపరంపరలో ఆ యజుర్వేద విద్య వ్యాప్తి కావడంచే యీ తైత్తిరీయమై **"కృష్ణయజుర్వేదం"**గా పిలువబడినది.

తైత్తిరీయ సంహిత, తైత్తిరీయ బ్రాహ్మణ్యము, తైత్తిరీయారంజకములు యీ మూడింటినీ కలిపి **"కృష్ణయజుర్వేద**మని చెప్పబడుతున్నది.

ఈ వేదభాగాన్ని అనుసరించిన వారు. **"కృష్ణయజుర్వేద"** శాఖీయులైనారు. నూటొక్క శాఖలున్న యీ కృష్ణయజుర్వేదంలో తైత్తిరీయ, మైత్రావరుశీయ, కాసిష్టల, కఠ అనే శాఖలు మాత్రమే మిగిలియున్నవి. తక్కినవన్నియూ నశించి పోయినవట!

ఆపస్తంబ, బోధాయన, సత్యాషాఢ, హిరణ్యకేశీయ, వైఖానస మున్నగు కల్ప సూత్రములు ననుసరించి, కృష్ణ యజుర్వేద శ్శాఖీయులు ఉపనయనము, వివాహము మున్నగు సకల కర్మలను ఆచరిస్తున్నారు. ఈ కృష్ణయజుర్వేదము బ్రహ్మసంప్రదాయ పద్ధతిలో వ్యాప్తికి వచ్చినది.

*వ్యాసం వశిష్ఠ నప్తారం। శక్తేః పౌత్రమకల్మషం॥*
*పరాశరాత్మజం। వందే శుకతాతం। తపోనిధిం॥*

– బ్రహ్మవైవర్త పురాణము ననుసరించి బ్రహ్మదేవుని నాలుక నుండి జనించిన వాడు వశిష్ఠుడు. అతడు నవబ్రహ్మలలో నొక్కడు. అతని పుత్రుడు శక్తిమహాముని, ఆ శక్తి పుత్రుడు పరాశరుడు. ఆ పరాశరుని ఆత్మజుడు వ్యాసుడు.

బ్రహ్మముఖమునుండి వెలువడి, అతని పుత్రపరంపరలోని వ్యాసునిచే విభజింపబడి, వ్యాప్తి చెందినదగుటచే యీ యజుర్వేదము **"బ్రహ్మ సంప్రదాయ పద్ధతి"**గా దూఢియైనది.

ఇక రెండవ ప్రధాన శాఖయైన **శుక్ల యజుర్వేదము** ఆదిత్యుడైన సూర్యభగవానునికే ప్రసాదింపబడినదగుటచే **"ఆదిత్య సంప్రదాయ"** మని పిలువబడినది. దీనికి ప్రధమాచార్యుడు యజ్ఞవల్క్యుడు.

వైశంపాయన మహర్షిచే బహిష్కృతుడైన యాజ్ఞవల్క్యుడు వేద విజ్ఞానపిపాసతీరక హిమాలయాలలోని హటకేశ్వరం వద్ద **"తిరిగి వేద విద్యను సంపాదింపదలచి"** వేదమాతైన గాయత్రి దేవి గురించి తీవ్రమైన తపస్సు చేయనారంభించాడట! అతని అకుంఠిత దీక్షకు, అఖండ తపస్సుకు మెచ్చి గాయత్రీ మాత ప్రత్యక్షమై, అతని కోర్కెను తెలిసి కాని **"యాజ్ఞవల్క్యా! పూర్వం సోమకాసురుడు బ్రహ్మదేవుని యొద్ద నుండి వేదాలను కొల్లగొట్టుకొని పోతుంటే, వానిలో కొంత భాగాన్ని సూర్యభగవానుడు సంగ్రహించి, తన యొద్ద నుంచుకొని యున్నాడు. కనుక నీవిప్పుదాతని మెప్పు పొంది, అనుగ్రహాన్ని సంపాదించుకొన్నావంటే, ఆ వేదభాగాన్ని నీకివ్వవచ్చు"** నని మార్గదర్శనం చేయించింది.

అందులకు సంతసించిన యాజ్ఞవల్కుడు తిరిగి అత్యంత నియమనిష్ఠలతో ఆదిత్యుని ఆరాధింపసాగాడు. శ్రీసూర్యభగవానుడును అతని తపోదీక్షకు, తీవ్రకాంక్షకు సంతుష్టుడై సాక్షాత్కరించి, **"భక్తా! సోమకాసురుని నుండి నేను సంగ్రహించిన వేదభాగము కొంత యజుర్వేదమునకు సంబంధించినదే! దానిన నీకిప్పుడు ప్రసాదించుచున్నాను. స్వీకరించు"**మని అశ్వ (వాజి) రూపంలో అనుగ్రహించినాడు.

తన తపము ఫలించి, లభించిన వేదభాగాన్ని యాజ్ఞవల్క్యుడు శ్రద్ధా సక్తులతో నేర్చి, తన శిష్య పరంపరకు భోధించినాడు. అప్పటి నుండి అది ఆదిత్య సంప్రదాయమైనది.

ఈ విధంగా తేజోవంతమైన సూర్యభగవానునిచే ప్రసాదింపబడినదగుటచే, యిది **"శుక్ల"** యజుర్వేదమయినది. దీనిననుసరించిన వారు **"శుక్లయజుర్వేదీయు"**లైనారు.

యాజ్ఞవల్క్యుడు సౌరాష్ట్రంనకు చెందిన వాడగుటచే, అతని శిష్యులు యీ శాఖను మొదట సౌరాష్ట్ర మిథిల దేశాలలో బాగా వ్యాప్తింపచేశారు. ప్రస్తుతమిది కాశ్మీర్, పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, బెంగాల్, బీహార్, మున్నగు ప్రాంతాలలో వ్యాపించియున్నది.

ఈ విధంగా శుక్ల యజుర్వేదులు ఉత్తరభారతదేశంలో హెచ్చు సంఖ్యలోనుండగా, కృష్ణయజుర్వేదములు దక్షిణ భారత దేశంలో అధికంగానున్నారు.

శుక్ల యజుర్వేద శాఖలు పదిహేను, ఇందులో కాణవ, మధ్యందిన శాఖలు ముఖ్యమైనవి. ఈ శాకీయులు పారస్కర, కాత్యాయన సూత్రముల ననుసరించి, తమ సమస్త శుభాశుభ కర్మలను వేదవిహితంగా నిర్వర్తించుకుంటున్నారు.

ఈ విధంగా యజుర్వేదము రెండు సంప్రదాయ పద్ధతులలో రెండు శాఖలుగా విస్తరిల్లి, భగవదారాధనలో క్రియాపూర్వకంగా వ్యాప్తినొందుచున్నది.

*ఓం సహనావతు।సహనౌ భునక్తు। సహ వీర్యం కరవావహై।*
*తేజస్వినావధీతమస్తు। మావిద్విషావహై॥*
*ఓం శాంతి: శాంతి: శాంతి:*
*హరి: ఓమ్ తత్సత్।*

ఇవాళ చేయగలిగే దాన్ని రేపటికి వాయిదా వేయొద్దు



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*1.ధర్మశాస్త్రం తెలియకుండా చెప్పవచ్చా?*

*వేద జ్ఞాన విహీనశ్చ ధర్మశాస్త్ర నిరర్థక:*
*యోవదతి దుర్ధీర్ధర్మం ప్రజేత్ నరకం ధృవమ్॥*

చాలా తప్పు. ధర్మశాస్త్రమే కాదు. జ్యోతిషం, వాస్తు, పురాణం, ఆయుర్వేదం ఇలాంటివి విద్యాభ్యాసం చేయకుండా ఎవరికీ కూడా చెప్పకూడదు. అలా చెప్పుట వలన రౌరవాది నరకాలకు పోతారు. అంతేకాకుండా శాస్త్రములు చదవకుండా వాటి గురించి చెప్పే వారికి ఇహలోకంలో, పరలోకంలో కూడా విచిత్ర శిక్షలు పడతాయి.

*2.దేవతా అర్చన విషయాలలో "ఘంట"కు ఎందుకు విశేషం చెప్ప బడినది?*

వివిధ వాయిద్యములకు ప్రాధాన్యత ఎలాగ ఉన్నదో అదే రీతిగా దేవతా అర్చనలలో కూడా మంగళవాయిద్యములకు ప్రాధాన్యత ఉన్నది. మంగళ వాయిద్యముల స్థానములో ఘంటలకు ప్రాధా q‹Ôás T#‡Ò³ ýË€+ÔáÁ+ **"ఘణ్టా భవేద శక్తస్య సర్వవాద్యమయీ యత:"** (వాద్యములను పూజా సమయమంలో చేయుటకు అశక్తత ఉన్నవారు) ఘంట సర్వవాద్య రూపము కావున, శక్తి ఉన్ననూ అ శక్తులయిననూ ఘంటావాద్యము చేసిన ఎడల మంగవాద్యములతో అర్చనలు చేసినట్లు అవుతుంది. అందుకే పూజా ఆరంభంలో **ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రాక్షసామ్ - కురుఘంటా రవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్...,** అని దేవతాహ్వానం పలుకుటకు ఘంటా రావం చేయమని మనకు ఆదేశించారు.

*3.దైవ పూజకు ఎరుపు, తెలుపు రంగు పూలు శ్రేష్ఠం అని చెబుతారు అయితే పసుపు రంగు చేమంతిపూలనే ఎక్కువగా ఉపయోగి స్తున్నా ఈ తేడా ఏమిటి?*

ప్రాంతంలో దొరికే పుష్పములను బట్టి ఆచారము మారుతూ ఉంటుంది. అన్ని ప్రాంతాలలో అన్నీ దొరకవు కదా! ఇందులో భక్తి,లక్ష్యం కూడా ప్రధాన భూమిక అవుతుంది. ఆ పూలలో శ్రేష్టమైనవి మల్లి, జాజి, పున్నాగ, మందార, పారిజాత, గన్నేరు వంటివి. విశేషంగా లక్ష్మీ అర్చనకు కలువలు, శివార్చనకు తుమ్మి, గణపతికి శ్వేతార్క యిలా కొన్ని విశేషాలు చెప్పబడినవి. అయితే చామంతికి ఉప్పొడి లేని కారణంగా పూజకు నిషేధమని కొందరి వాదన కూడా ఉన్నది. మన భారతీయ ఆచార వ్యవహారాలు అన్నీ కూడా భౌతికంగా మనకు ప్రకృతి నుండి దొరికే సదుపాయాలు ఆధారంతో మార్పు తీసుకొన్నవి. దీనికే ఆచారమని పేరు. ధర్మశాస్త్రంలో చెప్పబడినవి. ఆచారంలో మార్పు ఉంటాయి. ఇదే రీతి చామంతి కూడా. దక్షిణాదిలో చామంతి వాడకం పెద్దలందరూ ఆచరిస్తూనే ఉన్నారు. బంతి, చామంతి విషయంగా వాసన లేని పుష్పములు నిషేధమని, సువాసనలు రాని గడ్డిపూలు నిషేధమని పూజలు పనికిరావని చెప్తారు.

*4.శివాలయంలో ప్రదక్షిణలు చేయరాదని కొందరు చెబుతారు. దానికి ప్రత్యేక ప్రదక్షిణ విధి ఉన్నదని కొందరు చెబుతారు. వివరిస్తారా?*

శివుడు ప్రదక్షిణ ప్రియుడు. వినాయక చవితి కథ గణేశుడు శివునికి ప్రదక్షిణ చేసినట్లు ఉన్నది కదా? కావున అనుమానం లేదు. అయితే చండీ ప్రదక్షిణాలు విశేషంగా చెప్పబడినవి. ఇది ఒక ప్రదక్షిణగా చెప్పబడినవి.

*చండస్థానేతు సంకల్ప్య వృషభాదౌ ప్రదక్షిణమ్।*
*వృషం చండం వృషం చైవ సోమసూత్రం పునర్వృషం॥*
*చండం చ సోమసూత్రం చ పునశ్చండం పునర్వృషం।*
*నవప్రదక్షిణోపేతో య: కుర్యాచ్చ ప్రదక్షిణమ్॥*
*త్రింశత్స హస్రసంఖ్యాక ప్రదక్షిణఫలం లభేత్॥*

మొదట చండేశ్వరుని దగ్గర సంకల్పించి భజం ప్రభృతి సోమసూత్రం వరకు, సోమసూత్రం నుండి ప్రదక్షిణంగా ధ్వజం మీదుగా సోమసూత్రం వరకు, సోమసూత్రం నుండి అప్రదక్షిణంగా ధ్వజం మీదుగా సోమసూత్రం వరకు వెళ్ళి మళ్ళీ వెనుకకు ధ్వజస్తంభం వరకు రావలెను.

*5.వేదాలలో స్త్రీకి ప్రాముఖ్యం యిచ్చారా? లేదా?*


వేదం, శాస్త్రాలలో స్త్రీకి యిచ్చిన ప్రాముఖ్యత అసాధారణ మయినది. వేదాలు చెప్పిన రీతిగా మనం మన జీవన శైలి ఏర్పాటు చేసుకుంటే నేడు మనం ఈ చర్చ చేసేవాళ్లం కాదు. **"నస్త్రీ స్వాతంత్ర మర్హతి"** అనే అంశాన్ని భిన్న రూపాలలో చర్చలు చేసి అనేక అపార్థాలకు సంఘంలో అవకాశం యిచ్చారు.కానీ వేదం మాత్రం స్త్రీకి విశేషమయిన గౌరవం యిచ్చినది. స్త్రీ నియమాలు మనం ప్రశాంతంగా పరిశీలిస్తే మనవారు స్త్రీ రక్షణ నిమిత్తంగా ఆ విధమయిన కట్టుబాట్లు ఏర్పాట్లు ఎందుకు చేశారో? అవగాహన అవుతుంది. **"అంతేకానీ స్త్రీ మీద గౌరవం లేక కాదు అని అర్థమవుతుంది."** స్త్రీని వంటయింటి కుందేలుగా వేదం ఎప్పుడూ చెప్పలేదు. ఒకసారి కొన్ని వేదమంత్రాల అర్థం తెలుసుకుంటే వేదం స్త్రీకి ఎంత గౌరవం యిచ్చినదో తెలుస్తుంది. **"అయజ్ఞోవా ఏష: యోపత్నీక: నప్రజా: ప్రజాయేరన్"** యజ్ఞములు చేయుటకు భార్య లేనివానికి అర్హత లేదు.వివాహము లేకపోవుటచే సంతానయోగమువుండదు.**"జాయ మానోవై బ్రాహ్మణస్త్రీభిర్ ఋణవా జాయతే బ్రహ్మచరేణ ఋషిభ్యోయజ్ఞేన దేవేభ్య: ప్రజయా పితృభ్యం"**బ్రాహ్మణుడుగా పుట్టగానే మూడు రకములయిన ఋణములు కలిగి వుంటాడు. బ్రహ్మచర్య దీక్షతో ఋషి ఋణము, యజ్ఞముల ద్వారాదేవ ఋణ ము,సంతానమువలన పితృఋణము తీర్చడం జరుగుతుంది. మరి మార్కేండేయ పురాణంలో మనువుల కథలలో భార్య యొక్క విశిష్టస్థానం,సంతాన ఆవశ్యకత గురించి చెప్పబడింది కదా! పురాణ కథలు వేదములలోనివే.మనస్మృతిలో **"దారాధీన కథాస్వర్గ:పితృణా మాత్మనశ్చ:"** మనం తరించాలి అనిన,మన పితృదేవతలు తరించాలి అనిన ఆబాధ్యత ఆధీనమై యున్నదని అని చెప్పబడింది. మరి ఇలా శాస్త్రాలలో కూడా చెప్పబడింది కదా! **"గృహాంగ్నచ్చ గృహపత్నీం యధాసో వశీనీత్వం,విదధ మావదాశి పత్నీ: పారీణ హ్యస్యేశే పత్నీర్యై వానుమతం నిర్వపతి"** వివాహానంతరం గృహమునకు అధిపతిరాలిగా రమ్మని భార్యను పిలవడం. అలాగే వివాహానంతరం గృహస్థు సంపాదించి ఇంటికి తెచ్చిన ప్రతి ద్రవ్యము మీద భార్యదే ఆధిపత్యం వుంటుంది అనే మంత్రములకు అర్థం.ఈ విధంగా వేదం,శాస్త్రం,పురాణం అన్నిటా స్త్రీకి ప్రత్యేక స్థానం ఇచ్చారు. ఆచరణలో కనుబడుటలేదనేది మన మనోభావన మాత్రమే.

మిగతా వచ్చే సంచికలో . . .

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

-కీ॥శే॥జానమద్ది హనుమశ్ఛాస్త్రి,కడప.

## ఈశ్వరచంద్ర విద్యాసాగర్



బెంగాల్ రాష్ట్రంలోని మేదినీపూర్ జిల్లాలోని ఒక పల్లెటూరు వీరసింహ. ఆ గ్రామంలో ఒక బీద కుటుంబం. తల్లి కొడుకు మాత్రం ఉన్నారు. తల్లి పట్ల అత్యంత భక్తి కలవాడా బాలుడు. ఒకమారు ఆ గ్రామంలో తిరునాళ్ళ సందర్భంగా పెద్ద ఊరేగింపు సాగింది. గ్రామంలోని స్త్రీలు వవిలువైన చీరలు, నగలు, ధరించి, ఊరేగింపులో పాల్గొన్నారు. బీదరాలి వద్ద విలువైన చీరలు లేవు. నగలూ లేవు. అందుకు బాలుడు ఎంతో బాధపడ్డాడు.

ఆ బాలుడు పెరిగి పెద్దవాడయ్యాడు. విద్వాంసుడని పేరు సంపాదించాడు. ఉద్యోగంలో చేరాడు. ఒకరోజు తల్లి వద్దకు వెళ్ళి **"అమ్మా ఇప్పుడు మన పరిస్థితి మెరుగైంది. నీకు కొన్ని నగలు చేయించాలని నిశ్చయించుకొన్నాను. నీకేవి కావాలో చెప్పు"** అన్నాడు. **"బాబూ! నగలంటే ఆశలేనివారెవరుంటారయ్యా! ఆడవాళ్ళు నగలకోసం ఉవ్విళ్ళూరుతుంటారు. నీ ఆలోచన బాగుంది అలాగే చేయిద్దువు"** అన్నది. **"అయితే ఏం చేయించాలో చెప్పు స్వర్ణకారుణ్ణి పిలుచుకొనివస్తా"** అన్నాడా కుమారుడు కాసేపు ఆలోచించి, **"బాబూ! చాలా కాలంగా మూడు ఆభరణాలు కావాలన్న కోరిక ఉంది." "అయితే ఎందుకమ్మా ఇన్నాళ్ళుగా చెప్పలేదు. ఎప్పుడో చేయించేవాణ్ణి కదమ్మా"** అన్నాడు. **"అలాగే బాబూ! సంతోషం. అయితే నేను కోరే ఆభరణాలు చాలా విలువైనవి. అంత స్తోమత నీకు లేదనుకుని మౌనంగా ఉండిపోయాను ఇంతకాలం." "ఎంత ఖర్చు అయినాసరే తప్పక చేయిస్తాను చెప్పమ్మా. ఈ రోజే తగు ఏర్పాటు చేస్తా."**తల్లి నవ్వింది కొడుకును చేరదీసి తల నిమురుతూ ఎంతో ఆప్యాయంగా, **"బాబూ! ఆభరణాలు అలంకరించుకునే కాలం ఎప్పుడో పోయింది. జీవిత అంతిమ దశలో ఉన్నను. కాని చాలా కాలంగా మూడు ఆభరనాలు పట్ల ఆశ ఉంది"** అన్నది.

**"అయితే ఎందుకమ్మా! ఇంతకాలం చెప్పలేదు. ఏమి చేయించాలో చెప్పు వీలైనంత త్వరలో చేయిస్తా"** అన్నాడు.

**"వెండి, బంగారం, ముత్యాలు, రత్నాల నగలపట్ల నాకేనాడు మోజులేదు కాని బాబూ నీవు పుట్టిన ఈ ఊళ్ళో ఒక పాఠశాల లేదు. మంచి బడి పెట్టించు"** అదే నాకు కావలసిన మొదటి ఆభరణం.**"రోగుల దుస్థితి చూస్తూ ఉన్నావు. వారికోసం ఒక వైద్యశాల ఏర్పాటు చేయించు. అది నాకు కావలసిన రెండవ నగ.""ఈ ప్రాంతంలో చాలా మంది అనాథ బాలబాలికలు ఉన్నారు. వారికి తిండి వసతి చదువుకు తగు ఏర్పాటు చేయించు."** అదే నాకు కావలసిన మూడవ నగ. ఈ మూడు నాకు కావలసిన అమూల్యాభరణాలు అన్నదా తల్లీ. కుమారుని కళ్ళలో నీళ్ళు రాలాయి. తల్లికి నమస్కరించి **"అమ్మా! నన్ను ఆశీర్వదించు ఈ మూడు ఆభరణాలను త్వరలో సమకూర్చేందుకు ప్రయత్నిస్తాను"** అన్నాడు. ఆ తల్లి పేరు భగవతీ దేవి. ఆమె కుమారుడూ విఖ్యాత విద్వాంసుడైన పండిత ఈశ్వరచంద్ర విద్యాసాగరుడు వీరసింహ గ్రామంలో మొదట పాఠశాల ప్రారంభమైంది. క్రమంగా వైద్యశాల అనాథశరణాలయం ప్రారంభింపబడినాయి. **నేటికీ వీరసింహ గ్రామంలో అమూల్యాభరణాలుగా తమ కథ చెబుతారు.**

---



## ఆంధ్రానవమి వేడుకలు ఒట్టిమిట్టలోనే



ఒంటిమిట్ట రామాలయ గోపురం

**కడప:** రెండో భద్రాద్రిగా పేరొందిన పురాతన ఒంటిమిట్ట రామాలయానికి నవమి వేడుకల భాగ్యం లభించనుంది. కడపజిల్లా ఒంటి మిట్ట రామాలయం,విజయనగరం జిల్లా రామతీర్థం ఆలయంలో ఏ గుడిలో శ్రీరామనవమి రోజున ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించాలనే చర్చ కొంత కాలంగా జరుగుతుంది. ఒంటిమిట్టలోనే వేడుకలు నిర్వహించేలా ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంబంధిత దస్త్రంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకం చేశారు.

అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఏటా ఖమ్మం జిల్లా భద్రాచలంలోని రామాలయంలో నవమి వేడుకలకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించే ఆనవాయితి కొనసాగుతుంది. రాష్ట్ర విభజన జరగడంతో భద్రాచలం తెలంగాణ పరిధిలోకి వెళ్ళిపోయింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నవమి వేడుకలు ఎక్కడనేది చర్చనియాంశమైనది. వీటిని ఎక్కడ నిర్వహించాలనే దానిపై తుది నిర్ణయం తీసుకోవాలంటూ దేవాదాయ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి దరఖాస్తు పంపారు. ఫిబ్రవరి 17వ తేదీన ఒంటిమిట్ట ఆలయానికే ఆమోదం తెలుపుతూ ఆయన సంతకం చేశారు. ఈ విషయాన్ని కడపజిల్లాకు చెందిన ప్రభుత్వ విప్ మేడా మల్లిఖార్జునరెడ్డి ధృవీకరించారు. దస్త్రంపై సీఎం సంతకం చేసినట్లు సీఎం కార్యాలయం నుంచి ఆమేరకు ఉత్తర్వులు వెలువడ్డాయని చెప్పాడు.

**ఆలయ నేపథ్యం ఇదీ....**ఒంటిమిట్ట రామలయంలో శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి ఏటా ఉత్సవాలు జరుగతున్నాయి. కల్యాణోత్సవం రాత్రివేళ జరుగుతుంది. ఆలయ గర్భగుడి, ముఖ మండపం, గాలిగోపురం వేర్వేరు సమయాల్లో నిర్మితమైనట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. గుడిలో ఒకే శిలపై సీతారామలక్ష్మణుల విగ్రహాలు ఉంటాయి. 160 అడుగుల ఎత్తైన గాలిగోపురం, 32 స్తంభంతో ముఖమండపం ఉంటాయి. ఆలయానికి రెండు రకాల కథలు ఉన్నాయి. త్రేతాయుగంలో మృకండ మహర్షి, శృంగి మహర్షి ఈ ప్రాంతంలో యజ్ఞాలు చేస్తున్నపుడు రాక్షసులు ఆటంకం కలిగించారని, మహర్షులు రాముడిని ప్రార్థించగా యజ్ఞాలు ప్రశాంతంగా జరిగాయని, ఆ నేపథ్యంలో ఆలయం వెలసిందని అంటారు. ఈ గుడి నిర్మాణం సమాయానికి వనవాసంలో రాముడిని హనుమంతుడు కలవలేదని, అందువల్లే ఆలయంలో ఆంజనేయుని విగ్రహం ఉండదని చెబుతార. హనుమంతుడి విగ్రహం లేని ఏకైక ఆలయం ఇదేనని అంటారు. జానపదుల గాథ ప్రకారం ద్వాపర యుగంలో ఒంటడు, మిట్టడు అనే దొంగలు దారిదోపిడీలు చేసి ఓ గుహలో సొత్తుదాచుకునేవారు. ఓ సారి ఆ గుహలో సీతారామలక్ష్మణులు విగ్రహాల రూపంలో కనిపించి దొంగలిద్దరినీ బుద్ధిగా బతకాలని చెప్పడంతో వారిలో మార్పు వచ్చి ఈ రామాలయం నిర్మించారు. అందుకే ఈ ప్రాంతానికి ఒంటిమిట్ట అనే పేరు వచ్చింది.


**ముగ్గురే ముగ్గురు ఉత్తమ వైద్యులున్నారు, నియమిత ఆహారం, ప్రశాంత చిత్తం, ఉత్సాహం**

20ఎ పేజీ తరువాయి . . .



## డా॥ బి.వి.సుబ్రహ్మణ్యం - జాతీయ స్థాయి గుర్తింపుపొందిన ఫోరెన్సిక్ వైద్య శాస్త్ర వేత్త

**ప్రముఖుల పరిచయం**



భట్టారం విశ్వేశ్వర సుబ్రహ్మణ్యం (68 సం॥) వెంకటగిరి నెల్లూరు జిల్లా వాస్తవ్యుడు. సంప్రదాయ కుటుంబమునకు చెందిన భట్టారం రామచంద్రయ్య, విజయలక్ష్మిల ప్రథమ సంతానం. చిరు ప్రాయంలో అల్లరి చిల్లరిగా ఉంటూ, విద్యార్థి దశలో చక్కటి తెలివైన విద్యార్థిగా గురువుల ప్రశంసలనందుకుంటూ బైపిసి,యం.పి.సిలలో కూడా ప్రథముడుగా ఉత్తీర్ణుడయి బిటెక్, యంబిబిబిఎస్‌లలో కూడా సీటు సంపాదించుకుని చివరివరకు వైద్య వృత్తిని ఎంపికచేసుకున్నాడు.

వైద్య విద్యార్ధులకు సాధారణంగా  ఫోరెన్సిక్ మెడిసిన్ కోర్సుకు అనాసక్తికరమై వుంటుంది అలాంటిది వీరు ఆసక్తిగా ఫోరెన్సిక్ కోర్సును ఎంపికచేసుకుని ఎంబిబిఎస్, ఎండి డిగ్రీలలో కూడా ప్రతిభావంతుడుగా ఉత్తీర్ణుడయినాడు. వీరు క్రిమినల్‌లా, యోగాలలో కూడా డిప్లమో పట్టాపొందారు. కర్నూలులో ఎంబిబిఎస్, ఉస్మానియా వర్సిటిలో ఎండి, చేసి 22 సం॥ మొదలు, టూటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి నుండి 30వ సం॥లో బిహెచ్‌యు వారణాసిలో రీడర్ పదవి పొంది, 35 సం॥లకే ఇంఫాల్, మణిపూర్ రాష్ట్రంలో 2 సం॥ ప్రొఫెసర్‌గా పనిచేసి తదుపరి గుజరాత్ స్టేట్ మెడికల్ సర్వీసెస్‌లో బరోడా, జామ్‌నగర్, సూరత్, భావనగీర్‌లలో ప్రొఫెసర్, హెచ్‌ఒడి, డీన్ సూపరిండెంట్‌గా వివిధ స్థాయిలలో పనిచేసి విశ్రాంత ఆచార్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి పదవీ విరమణచేసి, నెల్లూరులో నారాయణ మెడికల్ కాలేజీ వ్యవస్థాపక ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఆనారోగ్య కారణంగా పరిపాలనా బాధ్యతల నుండి వైదొలగి హెచ్‌ఒడిగా పనిచేస్తున్నారు. ఫోరెన్సిక్ మెడిసిన్ ఉద్యోగ రీత్యా వృత్తి పరమైన సేవలకే పరిమితం కాకుండా పరిశోధనాత్మకంగా ఫోరెన్సిక్ శాస్త్రంలోని లోతు పాతులను శోధించి పరిశోధనా పత్రాల రూపంలో, పరిశోధనా సదస్సులలో చర్చించి 30కిపైగా పరిశోధనాపత్రాలను పేరొంది వివిధ శాస్త్రపత్రికలలో వాటిని ప్రచురించే అర్హతను పొందారు.

ఇండియన్ ఫారెన్సిక్ అకాడెమి ఆఫ్ మెడికల్ సైన్స్, ఇండియన్ ఫోరెన్సిక్, కాంగ్రెస్ ఆఫ్ ఫోరెన్సిక్ అండ్ టెక్నాలజీ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లలో జీవిత సభ్యులుగాను ఉన్నారు. పై సంస్థల సదస్సులలో, తన ప్రతిభావంతమైన పరిశోధనలకు గుర్తింపుగా యుజెఎఎస్ అవార్డ్, వి.వి.సహయ్ అవార్డ్ ,రాష్ట్రీయ రతన్ అవార్డు, విజయశ్రీ అవార్డ్, జిఎంటిఎ అవార్డ్, విశిష్ట సేవా పురస్కార్, మొదలైన ప్రతిభాపురస్కారాలందుకుని ఇటీవల జనవరి 25వ తేదీన హక్ & బొస్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ ను అందుకొని జాతీయ స్థాయి ఫోరెన్సిక్ మెడిసన్ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. వీరి శాస్త్రంలో బహుళ ప్రచారం పొందిన ఫోరెన్సిక్ వైద్య శాస్త్ర గ్రంథాలు, క్లాస్ రూమ్ నుండి మెడికల్ లీగల్ కేసులకు ఉపయుక్తమయ్యే రచనలు, రెఫరెన్స్ స్థాయి గ్రంథాలను కూడా ప్రచురించి, ప్రతిభావంతుడైన ఫోరెన్సిక్ శాస్త్రవేత్తగా గుర్తింపుపొందారు.

*సేకరణ: భాస్కర సూర్యనారాయణ, వెంకటగిరి.*

---

## వైద్య విజ్ఞాన వేత్తలకు ప్రతిభాపురస్కారం





ఇరువురు వైద్య విజ్ఞాన శాస్త్రవేత్తలు - డా॥ బి.వి.సుబ్రహ్మణ్యం, హెచ్.ఒ.డి.నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు మరొకరు శ్రీమతి డా॥ కె.కోటేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు వారికి ఫిబ్రవరి 15 ఆదివారం సాయంత్రం శంకరమఠం ప్రాంగణంలో డా॥ కె.సంజీవరాయుడు, అధ్యక్షులు, ఐయంఎ, వెంకటగిరి యూనిట్, అధ్యక్షతన డా॥ వి.బి.సాయికృష్ణయాచేంద్ర, గేయధారస్రష్ట, వెంకటగిరి రాజవంశీయుడు, శనగవరపు వెంకటశర్మ, లయేసన్ అధికారి టిటిడి (యస్.వి.వి.సి) తిరుపతి, ఎ.ఎస్.కృష్ణారావు మరియు ఇతర పురప్రముఖులు సంక్షిప్తంగా ఇరువురు పురస్కారం గ్రహతల గూర్చి:**డాక్టర్ బి.వి.సుబ్రహ్మణ్యం:** బాల్యం నుండి పాఠశాల, స్కూలు, కాలేజి స్థాయిలలో తన మేధాస్థాయి ప్రకటిస్తూ, యం.బి.బి.యస్, కర్నూలు లోను, ఉస్మానియా మెడికల్ కళాశాలలో యం,డి పట్టాను పొందారు. ఉస్మానియా మెడికల్ కళాశాలలో యం.డి చేసిన అనంతరం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసి తదుపరి ఇంఫాల్, మణిపూర్ రాష్ట్రంలో 35 సం॥ప్రాయంలో ఆచార్య పీఠాన్ని అధిష్టించారు. సాధారణంగా వైద్య విద్యలో ఫోరెన్సిక్ మెడిసన్ విషయాలు అనాసక్తి కరమైనవి. ఎవరూ ఎంపిక చేసుకొను ఆసక్తి చూపని సబ్జెక్టును డా॥ బి.వి.సుబ్రహ్మణ్యం, ఎంపిక చేసుకుని, దానికి తన పరిశోధనలతో రచనలతో జీవం పోసి ఆసక్తి కరమైన సబ్జెక్టుగా మలచి తన విద్యార్థులను ఉత్తేజపరచడమేగాక తన రచనా గ్రంధాలు రిజినల్ నేషనల్ కోర్టు ఆఫ్‌లా లో లాయర్లకు, రక్షణ విభాగానికి, వైద్యులకు రెఫరెన్స్ గ్రంథాలుగా గణతికెక్కింప చేశారు. క్లాస్ రూమ్‌లలో కూడా ఉపయుక్తమైన రచనలను చేశారు. అనేక మంది పరిశోధనా విద్యార్థులకు మార్గదర్శియై డాక్టరేట్ పట్టాలను పొందేలా చేశాడు. ఇటీవల వీరికి నేషన్ అకాడమీ ఆఫ్ ఫోరెన్సిక్ మెడిసిన్ వారు **"హక్ & బోస్"** లైఫ్ టైమ్ అచ్చీవ్‌మెంట్ అవార్డు ప్రధానం చేశారు. **శ్రీమతి డా॥ కె.కోటేశ్వరి:** వెంకటగిరి వాస్తవ్యులు, విద్యార్థి దశలో ప్రతిభ గల విద్యార్థినిగా గుర్తింపు పొంది యంబిబిఎస్ డిజిఓ చేసి ప్రభుత్వ అధికారిణిగా నియమితులైనారు. వివిధ ప్రాంతాలలో పి.హెచ్‌సిలలో మండల స్థాయిలో గ్రూప్ వైద్య అధికారుల వద్ద రోగుల వద్ద, ప్రజల వద్ద మన్ననలు పొంది వత దశంకంలో 6 మార్లు ప్రభుత్వం నుండి విశిష్ట వైద్య సేవా పురస్కారలను గ్రహించి ఒక సం॥ పాటు అదనపు డి.ఎం&హెచ్ఒ (ఫాక్)గా పని చేసిన వీరు గత మాసంలో చిత్తూరు జిల్లా వైద్య - ఆరోగ్య శాఖాధికారిణిగా పదోన్నతి పొందారు. వీరు ఇరువురికి శంకరమఠము యాజమాన్యం వారు, వెంకటగిరి మరియు ఐయంఎ యూనిట్‌వారు సంయుక్తంగా ప్రతిభా పురస్కారాలను అందచేశారు.

**సేకరణ: డా॥బి.సూర్యనారాయణ, వెంకటగిరి.**

**ఆత్మ విశ్వాసం ఉన్నవాడికే ఆనందం దక్కుతుంది.**

భారతరత్న పొందిన మరో ఆణిముత్యం

# మదన్‌మోహన్ మాలవ్య

భారతరత్న పొందిన 23వ బ్రాహ్మణుడు



**మ**దన్‌మోహన్ మాలవ్య ఒక భారతీయ విద్యావేత్త మరియు గుర్తించదగిన రాజకీయవేత్త, భారత స్వాతంత్ర్య ఉద్యమ కారుడు, భారత జాతియ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా నాలుగు సార్లు ఎన్నుకోబడ్డారు. ఆయనను **"పండిట్"** మరియు **"మహామన్"** బిరుదులతో ప్రభుత్వం గౌరవించింది. మాలవ్య భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా 1909, 1913, 1919. 1932 మొత్తం నాలుగు సార్లు పనిచేసారు. ఆ తరువాత ఆయన 1934లో కాంగ్రెస్ పార్టీ వదిలి వెళ్ళారు. మాలవ్య భారతదేశంలో స్కౌటింగ్ వ్యవస్థాపకులలో ఒకడిగా ఉండెను. 1909లో ఆయన అలహాబాద్‌లో ఒక అత్యంత ప్రభావితమైన ఇంగ్లీష్ వార్తపత్రిక **"లీడర్"**ను స్థాపించారు. ఆయన హిందూస్థాన్ టైమ్స్‌కు 1924 నుండి 1946 వరకు చైర్మన్‌గా వ్యవహరించారు. మాలవ్య 153వ జన్మదినమునకు ముందురోజు డిసెంబరు 24 2014న భారతదేశం యొక్క అత్యున్న పౌర పురస్కారం, భారతర్నతో సత్కరించారు.

**ప్రారంభజీవితం విద్య:**–మాలవ్య అలహాబాద్‌లోని నార్త్–వెస్ట్రన్ రపొవిన్సెస్‌లో 1861 డిసెంబరు 25న జన్మించారు.మాలవ్య సాంప్రదాయకంగా రెండు సంస్కృత పాఠశాలలో చదువుకొని తరువాత ఒక ఆంగ్ల పాఠశాలలో విద్య కొనసాగించారు. మాలవ్య తన ప్రాథమిక విద్యను హరిదేవ ధర్మ జ్ఞానోపదేశ్ పాఠశాలలో ప్రారంభించారు. అప్పుడు అతను **మకరంద్** అనే కలం పేరుతో పత్రికలకు పద్యాలు వ్రాయడం ప్రారంభించారు. తరువాత అతను అలహాబాద్ జిల్లా స్కూల్‌లో చేరారు. మాలవ్య ముయిల్ సెంట్రల్ కాలేజ్ నుండి 1879లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అలహాబాద్ యూనివర్శిటి హరిసనన్ కాలేజ్ ప్రిన్సిపల్ ఇతని కుటుంబ ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని నెలవారి స్కాలర్షిప్ అందించారు దాంతో అతను కలకత్తా విశ్వవిద్యాలయంలో బి.ఎ పూర్తి చేయగలిగాడు. అతను సంస్కృతం ఎంఎ కావలెనని ఎంచుకున్నప్పటికి అతని కుటుంబం పరిస్థితుల వలన అతను తన కృటుంబం వృత్తి తీసుకోవాలని కోరుకోవడంతో 1884లో మదన్ మోహన్ మాలవ్య గవర్నమెంట్ హైస్కూల్‌లో ఒక సహాయకుడు మాస్టర్‌గా అలహాబాద్‌లో తన వృత్తిని ప్రారంభించాడు.

**వ్యక్తిగత జీవితం:**–ఆయన 1978లో తన 16వ యేట మీర్జాపూర్‌లో కుందన్‌దేవిని వివాహం చేసుకున్నారు. ఆయనకు నలుగురు కుమారులు రమాకాంత్, అరప్, ముకుంద్, గోవింద్, మరియు ఇద్దరు కుమార్తెలు రామ మరియు మాలతి.

**రాజకీయ జీవితం:**–మాలవ్య 1909 మరియు 1918లో భారత జాతియ కాంగ్రెస్ నాయకుడిగా ఎన్నికైనప్పుడు ఒక మోస్తారు నాయకుడు, ఆయన 1916 ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలను వ్యతిరేకిస్తూ లక్నో ఒప్పందం చేసినపుడు మహాత్మా గాంధీ ద్వారా **"మహామన్"** అనే బిరుదును పొందారు. ఆయన 1912 నుండి ఇంపిరియల్ లెజిస్టేటివ్ కౌన్సిల్ సభ్యుగా పనిచేశారు 1919లో దానిపేరు సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లిగా మార్చబడింది. ఆయన 1926 వరకు దాని సభ్యునిగా కొనసాగారు. మలవ్యా సహాయనిరాకరణోద్యమంలో ఒక ముఖ్య వ్యక్తి. 1928లో లాలా లజపతిరాయ్, జవహర్‌లాల్ నెహ్రూలతో సైమన్ కమీషన్‌కు నిరసనగా ఉద్యమం చేశారు. 1930లో జరిగి రౌండ్‌టేబల్ సమావేశానికి ఒక ప్రతినిధిగా ఉన్నారు. ఆయన కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా నియంమించబడ్డ సమయంలో 1932 ఎప్రిల్ 25వ తేదీన పౌర నిరాకరణోద్యమంలో ఢీల్లీలో 450 కాంగ్రెస్ వాలెంటీర్లతో కలిసి అరెస్ట్ అయ్యారు. 25 సెప్టెంబరు 1932లో పూనా ఒడంబడిక ఒప్పదంపై హిందువుల్లో అణగారిన వారి తరపున అంబేద్కర్ మియు ఇతర హిందువుల తరపున మాలవ్యా సంతకాలు చేశారు.

**పాత్రికేయ వృత్తిలో:**–1889లో **"ఇండియన్ యూనియర్ ఎడిటర్‌గా మారారు"**. లక్నో **"ది అడ్వకేట్"**తో **"భారతీయ యూనియన్"** చేర్చడానికి తర్వాత, మాలవ్య తన సొంత వీక్లీ **"అభ్యుదయ"** (1907–1909)ను ప్రారంభించారు. ఆయన సమకాలీన విషయలపై మతపరమైన విషయాలపై వ్రాసే వ్యాసాలు అలాగే పద్యాలు **"మక్రంద్"** అనే మారుపేరుతో **"హరిశ్చంద్రికా"** **"హిందీ ప్రదీపా"** పేరుతో ప్రచురితమైనాయి. ఆంగ్ల ప్రభుత్వం 1908లో ముద్రణ చట్టం మరియు వార్తపత్రిక చట్టం తీసుకువడానికి ప్రయత్నించినపుడు మాలవ్య చట్టానికి వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించారు. అలహాబాద్‌లో కాన్ఫరెన్స్ నిర్వహింమచారు. అప్పుడాయన దేశవ్యాప్తంగా సమర్థవంతంగా ప్రచారం చేయడానికి ఒక ఆంగ్ల వార్త పత్రిక అవసరమైంది. మోతీలాల్ నెహ్రూ సహాయంతో 1909లో **"లీడర్"** అనే డైలీ ఆంగ్ల పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికకు ఆయన 1909–1911 వరకు ఎడిటర్‌గా 1911 నుండి 1919 వరకు అధ్యక్షుడుగా వ్యవహరించారు. 1910లో మాలవ్య హిందీ కాగితం **"మర్యాదరామన్న"** ప్రారంభించారు. 1933లో మలావ్యా మత ధార్మిక అభిరుచులకు అంకితం అవ్వడంతో బెనారస్‌లో **సనాతన ధర్మ** పేరుతో ఒక పత్రికను ప్రారంభించారు.

**లీగల్ జీవితం:**–1891లో మాలవ్యా తన ఎల్ఎల్‌బి అలహాబాద్ లా కళాశాలలో పూర్తి చేశారు. అలహాబాద్ డిస్ట్రిక్ కోర్టులో 1893లో అభ్యాసం ప్రారంభించారు.

**మిగతా ప్రక్కపేజీలో . . .**

23వ పేజీ తరువాయి . . .

**కాశీ లేదా వారణాసి హిందూ మతం విశ్వవిద్యాలయం::**-ఏప్రిల్ 1911లో మాలవ్య అనిబీసెంట్ కలుసుకున్నారు. వారణాసిలో ఒక సాధారణ హిందు మత విశ్వవిద్యాలయంలో పనిచేశారు. 1898లో బెసంట్ మరియు తోటి హిందు మత ధర్మకర్తల కాలేజ్‌ని స్థాపించారు ఈ కళాశాల కూడా కొత్త విశ్వవిద్యాయంలో ఒక భాగంగా మారడానికి ప్రభుత్వం అంగీకరించింది. అందువలన కాశీలో హిందు మత విశ్వవిద్యాలయం బెనారస్ చట్టం 1915 కింద 1916లో స్థాపించబడింది. నేడు అది భారతదేశం యొక్క ప్రముఖ అభ్యాస సంస్థగా మిగిలిపోయింది. 1939లో ఆయన ఉప కులపతిగా ఎడమ బెనారస్ సింహసనాన్ని అధిరోహించారు.

**సామాజిక పరిశోధన:**-మాలవ్య అంటరానితనం తొలగింపులో ముఖ్య పాత్ర పోషించారు. 1933లో మాలవ్య అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో **హరిజన్ సేవక్ సంఘ్** స్థాపించబడింది. అంటరానితనం సమస్యను పరిష్కరించడానికి మాలవ్యా అంటరానికి వారికి ఒక హిందూమతం పద్ధతి అనుసరించి మంత్రదీక్ష ఇచ్చేవారు. ఆయన ఇలా చెప్పేవాడు **"మంత్రాలు రాజకీయంగా మరియు ఆధ్యాత్మికంగా, సామాజికంగా వారి అభ్యున్నతికి ఒక నిర్దిష్ట సాధనంగా ఉంటుంది.** 1936లో మాలవ్య కుల అవరోధం నిర్మూలన కోసం హిందూ మతం దళితుల నాయకుడు పిఎన్ దాజ్‌బోజ్ మరియు 200 మంది దళిత ప్రజల సమూహముతో కలరాం దేవాలయంలోనికి ప్రవేశించారు. అప్పుడు దళిత సభ్యులు కలరాం ఆలయం రథయాత్రలో కూడా పాల్గొన్నారు.

**లెగసి:**-మాలవ్యా నినాదం **"సత్యమేవ జయతే"**బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అలహాబాద్, లక్నో, ఢిల్లీ, భూపాల్, దుర్గ్ మరియు జైపూర్‌లో కొన్ని ప్రాంతాలకు అతని పేరు పెట్టారు. జబల్పూర్‌లో ఒక చదరపు ప్రధాన నగరాన్ని మాలవ్య చౌక్ అంటారు. భారత తపాలాశాఖ 1961లో తన 100వ జన్మదిన సందర్భంగా తపాలా బిళ్ళను విడుదల చేసింది. మహామన యొక్క జీవిత పరిమాణం చిత్రం భారతదేశ అప్పటి ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. 1961లో శత జమంతి సందర్భంగా మరో ప్రెసిడెంట్ డా॥ రాధాకృష్ణన్ బెనారస్ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం ముందు విగ్రహం ఆవిష్కరించారు. **డిసెంబరు 25, 2008న మాలవ్య పుట్టినరోజు సందర్భంగా మహామన మదన్ మోహన్ మాలవ్యా జాతీయ స్మారకాన్ని అప్పటి అధ్యక్షుడు ఎపిజె అబ్దుల్ కలాం ప్రారంభించారు.** 2011లో మాలవ్య 150 జయంతి సందర్భంగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆయన మెమోరియల్ స్కాలర్‌షిప్‌లను విద్య సంబంధిత అవార్డులతో పాటు కాశీ హిందూ మత విశ్వవిద్యాలయం వద్ద మాలవ్య స్టడీస్ సెంటర్ ఏర్పాటును ప్రకటించారు. అలాగే ఆయన జీవిత చరిత్రను విడుదల చేశారు.

## వార్తలు

## ఒంగోలులో బ్రాహ్మణ హాస్టలు, వృద్ధాశ్రమం ప్రారంభం



**ఒంగోలు:** సేవా కార్యక్రమములు అభినందనీయమని కుర్తాళం పీఠాధిపతులు సిద్ధేశ్వరానందభారతీస్వామి పేర్కొన్నారు. ఒంగోలు లోని రాజీవ్ నగర్‌లో నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ వృద్ధాశ్రమం మరియు విద్యార్థుల వసతి గృహమును ఫిబ్రవరి 6వ తేదీ ఆయన ప్రారంభించి అనుగ్రహభాషించారు. బొల్లాపల్లి వెంకట సుబ్బారావు కోటిరూపాయల విలువ చేసే స్థలంను ఉచితంగా ఇవ్వగా ఆస్థలంలో ఒక కోటియాభై లక్షరూపాయల వ్యయంతో దాతల సహకారంతో 5 అంతస్థులు, 40గదులు, వంటశాల, భోజనశాల, లైబ్రరీ మరియు అన్ని అంతస్థులకు లిఫ్టుసౌకర్యంతో నూతన భవంతిని నిర్మించారు. ఇందులో 24 మంది బ్రాహ్మణ వృద్ధులకు వసతి, భోజన సౌకర్యము తో పాటు, ప్రతిభ కలిగిన 24 మంది బీద బ్రాహ్మణ విద్యార్థులకు ఉచితవసతి,ఉచిత భోజనసౌకర్యములను ఏర్పాటు చేశామని ఆశ్రమ గౌరవ అధ్యక్షులు బొల్లాపల్లి వెంకటసుబ్బారావు తెలిపారు. తదుపరి బ్రాహ్మణ వయోవృద్ధుల సంక్షేమ సమితికి పాలక వర్గమును కుర్తాళం పీఠ ప్రతినిధి ముదివర్తి కృపాసాగర్ ప్రకటించారు.

అధ్యక్షులుగా మతంపల్లి దక్షిణామూర్తి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, గూడా రామమోహన్, కార్యదర్శిగా కరవది వెంకటసుబ్బారావు,సహాయకార్యదర్శిగా ధేనువకొండ వెంకట సుబ్బారావు కోశాధికారిగా కస్తూరి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా వెంపటి మారసుబ్బయ్య, మహంకాళి వెంకటశేషయ్య, మద్దులూరి రవీంద్రనాథ్, తంగిరాలలక్ష్మీకామేశ్వరి, ముక్తినూతల పాటి శర్వాణి, ఎన్నికైనారు. ప్రత్యేక ఆహ్వానితులుగా చీమలమఱ్ఱి వెంకటసుబ్బారావు, గానుగపాటి చక్రధరరావు నియమించారు. ఈ కార్యక్రమము నకు జిల్లా బ్రాహ్మణ సంఘం కోశాధికారి భండారం శాయికృష్ణశర్మ, ఒంగోలు నగర కార్యదర్శి పాంచాలవరపు రామచంద్రమూర్తి, జిల్లాలో వివిధ మండలాల బ్రాహ్మణ సేవా సంఘముల నాయకులు హాజరయి నారు.

యజ్ఞోపవీతం ఆత్మీయులుగా మీరు మీ బంధువులను,స్నేహితులను "యజ్ఞోపవీతం" చందాదరులుగా కనీసం ముగ్గుర్ని అయినా చేర్పించండి !

## బ్రాహ్మణులకు ఉచిత వైద్య శిబిరం



నరములు మరియు మెదడుకు సంబంధించిన వ్యాధులకు **ఉచిత వైద్య చికిత్సా శిబిరం ప్రత్యేకంగా బ్రాహ్మణ కుటుం బముల వారి కొరకే ఏర్పాటు చేయడం జరిగింది.** ఈ శిబిరాన్ని భారత దేశంలోనే పేరు ప్రఖ్యాతులు కలిగిన ప్రముఖ వైద్య శిఖామణి కర్నూలు వాస్తవ్యులు సీతారాం నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా నలుమూలల నుండి నూటాముప్పై మంది రోగులు వద్య పరీక్షలు చేయించుకొన్నారు, సీతారాం వచ్చినవారందరికి ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు ఎంతో శ్రద్దతో వారికి తమ సేవలందించారు. అనంతరం సమాఖ్య సభ్యులు డా॥ సీతారాంకి ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన సభకు సమాఖ్య చైర్ పర్సన్ డా॥ గోపీనాథ్ అధ్యక్షత వహించగా సమాఖ్య అధ్యక్షులు జి.వి.శివరావు, ప్రముఖ వైద్యులు డా॥డి.ప్రభాకరరావు, న్యాయవేత్త సురేష్, ప్రముఖ పండితులు, అవధానులు, మాడుగుల శివశ్రీశర్మ వేదిక నలంకరించారు. సమాఖ్య చైర్ పర్సన్ డా॥గోపీనాథ్ మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబాలు చాలావరకు పేద స్థితిలో ఉన్నాయని అలాంటి వారికి సహకరించేందుకే సమాఖ్య ఏర్పాటు చేయడిందని అందులో భాగంగానే ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ముందు ముందు పేద బ్రాహ్మణ కుటుంబాల సహాయార్థం విరాళాలు సేకరించి విద్య, వైద్యం, న్యాయసలహాలు, వగైరా తమ వంతు సహకారమందిస్తామన్నారు. శివరావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో మంచి కార్యాలు నిర్వహించి బ్రాహ్మణ సంక్షేమానికి తగినంత సహకరమందిస్తామన్నారు. శివశ్రీ, లాయరు సురేష్, సమైఖ్య అభివృద్ధి కొరకు తమ వంతు సహకారమందిస్తామన్నారు. **డా॥ ప్రభాకరరావు సమాఖ్య నిర్వ హించిన కార్యక్రమాల పట్ల స్పందిస్తూ 50 వేల భూరి విరాళాన్ని ప్రకటిం చారు.** తదుపరి డాక్టర్ సీతారాంకి దేవుని కడప పూజారులు శేషాద్రి, శివశ్రీ, గండికోట సుబ్రహ్మణ్యం, ఆశీస్సులందిస్తుండగా సమాఖ్య సభ్యులు ఘనంగా సత్కరించారు. తొలుత నైషదం ప్రతామశర్మ, మండడి శ్రీనివాస శర్మ తదితర వైదిక శిఖామణులు సీతారాంకి పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. ఈ క్యాక్రమంలో సమాఖ్య కార్యవర్గసభ్యులతో పాటు సంగ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు. వారందరికి పేరు పేరును సమాఖ్య తరపున కృతజ్ఞతలు తెలుపుకొన్నారు. కార్యక్రమానంతరం సమాఖ్య చక్కటి విందు ఏర్పాటు చేశారు.

**సేకరణ:మాచిరాజు రమణయ్య, కడప**

## బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకెళ్ళాలి!

కడప నగరంలో సమైక్య బ్రాహ్మణ సమాఖ్య పేరుతో నూతనంగా ద్వైత అద్వైత విశిష్ఠాద్వైత భావబేధముల లేకుండా అందరు ఏకమై పేద బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా సంఘటితంగా కలిసి పనిచేయాలని పేద బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థుల చదువులకొరకు, వైద్యము కొరకు మరియు వారికి అవసరమైతే మంచి మరియు చెడు అనగా అపరకర్మలు తదితర విషయాలలో సహకార మందించి బ్రాహ్మణ కుటుంబా లను ఆదుకోవాలన్న సదుద్దేశంతో సమైక్య బ్రాహ్మణ సమాఖ్య పేరుతో ఒక సంఘమును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సంఘమునకు చైర్‌పర్సన్ గా డా॥గోపీనాథ్, అధ్యక్షులుగా జి.వి.శివరావు,ఉపాధ్యక్షులుగా ఎ.యస్. బాలకృష్ణ, యస్.చంద్ర మౌళిలను, ప్రధాన కార్యదర్శిగా మాచిరాజు రమణయ్య ను, సంయుక్త కార్యదర్శిగా కైస కుమారస్వామిని, కార్యనిర్వాహణ కార్యదర్శిగా కైలాస్‌సాగర్‌ని, కోశాధికారిగా సి. హెచ్.నాగభూషణరావుని, ఇసి మెంబర్లుగా ఒ.మురళి, డా॥ శేషాద్రి, యాన్.వి.బాలాజీలను ఏకగ్రీవంగా ఎన్నుకొబడ్డారు. ఇంక కమిటి త్వరలో మరింతగా విస్తృతపరచి సేవాతత్పరులైన వారి సేవలు వినియోగించుకోవాలని తీర్మానించారు మరియు మహిళా విభాగం యువ విభాగం,న్యాయసలహావిభాగం లాంటివి ఏర్పాటు చేసే బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమము కొరకు పాటు పడాలని కమిటీ తీర్మానించారు.

## వార్తలు

## బ్రహ్మానందం విశ్వనాథ్‌కు పాదాభివందనం




దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్స్ ఫంక్షన్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్‌కు జీవన సాఫల్య పురస్కారం అందచేశారు. కృష్ణంరాజు, హాస్యనటుడు బ్రహ్మానందం సంయుక్తంగా ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం శిరస్సు వంచి విశ్వనాథ్‌కు పాదాభివందనం చేయడం వేదికపైనున్న ప్రతిఒక్కరినీ కదిలించింది. కె.విశ్వనాథ్ వంటి ధన్యజీవిని సంత్కరించడం తెలుగు వారందరికి జీవన సాఫల్య పురస్కారం వంటిదని సిరివెన్నెల సీతారామ శాస్త్రి వ్యాఖ్యానించారు. అనంతరం విశ్వనాథ్ మాట్లాడుతూ "**నేను గొప్పవాడిని కాదు. అద్భుత శక్తులేమి లేవు. చదువుకున్నదీ అంతంత మాత్రమే. కానీ నా పని నేను చేసుకోవడం, నమ్మిన దానికి కట్టుబడటం నా విజయ రహస్యం. తపస్సు అంటే దేవుడికోసం చేసేది కాదు. చేసే పనిని ఇష్టపడి, ప్రేమించి సంపూర్ణం చేసినవాడే తపస్వి**" అని అన్నారు. ఈ కార్యక్రమం లో కోటి, చిత్ర, దేవిశ్రీప్రసాద్, అల్లరి నరేష్, శర్వానంద్, ఎం.ఎం.శ్రీలేఖ, రఘు కుంచె, అలీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అభిషేక ప్రియునికి విశేష పూజలు



**కడప:** మహాశివరాత్రి సందర్భంగా ఎన్‌జిఒకాలనీలో నున్న వినాయక దేవాలయం వద్ద అభిషేక ప్రియుడైన పరమ శివునికి భక్తులు విశేష పూజాకార్యక్రమాలైన రుద్రాభిషేకం, లింగాష్టకం,బిల్వాష్టకం,శివపంచాక్షరీ మంత్రాలతో స్వామికి పూజలు చేసి, శివలింగ స్వరూపాన్ని దీపాలతోను ముగ్గులతోను అలంకరించారు.ఈ అలంకరణ చూచేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి పూజలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని శ్రీమతి కె.వి.సరోజాదేవి,డాక్టర్ శైలజ.లక్ష్మి,విజయ.అరుణ, సుజాత, రేణుక తదితర నిర్వాహక కమిటీ సభ్యులు హాజరయ్యారు

**-కైలాససాగర్.కడప**

గోత్రాలు

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| లిఖిత | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| లోకపుర్ | ఋగ్వేదం | తెలియదు | తెలియదు | తెలియదు |
| లోమతే | యజుర్వేదం | భారద్వాజస | భవాని తులజాపూర్, ఖండోబా, జెజూరి | తెలియదు |
| లొతంగనే | యజుర్వేదం | పరాశార | లక్ష్మీ-వేంకటేశ్వరస్వామి, తిరుపతి, తిరుమల, కొల్హాపూర్ | తెలియదు |
| లూలే | తెలియదు | కౌశిక | రేణుక, మహూర్ | తెలియదు |
| మందవగనె | ఋగ్వేదం | వశిష్ట | లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, తులజాపూర్ దేవి | నశిక్ |
| మదనే | యజుర్వేదం | శాండిల్య | జ్యోగేశ్వరీ, ఔరంగాబాద్, మహారాష్ట్ర, ఖండోబా, జెజూరి | తెలియదు |
| మహాశబ్దే | ఋగ్వేదం | శాండిల్య | రేణుక, మహూర్, మహారాష్ట్ర | తెలియదు |
| మహులీకర్ | యజుర్వేదం | శాండిల్య | నరసింహ | తెలియదు |
| మైరల్ | ఋగ్వేదం | కౌండిన్య | భవాని, తులజాపూర్ మహారాష్ట్ర, | ములతాయ్, ఎం.పి, బలాఘాట్, ఎంపి, నాగ్‌పూర్, బండారా, అకోలా |
| మల్లికర్ | ఋగ్వేదం | కాశ్యప | చంద్రాలపరమేశ్వరి సన్నతి | మల్లి దార్వాడ్ |
| మలోదే | యజుర్వేదం | కాశ్యప | భవాని తులజాపూర్, శ్రీవిట్టల్ పండలీపూర్ | తెలియదు |
| మంబేకర్ | ఋగ్వేదం | కౌండిన్య | మహాలక్ష్మీ అమరావతి | తెలియదు |
| మండె | యజుర్వేదం | కాశ్యప | మహుర్చిదేవి, నరసింహ | సావ్‌కేడ్, గంగాపూర్ తాలూకా, ఔరంగాబాద్ |
| మండకె | ఋగ్వేదం | అత్రి | తులజాభవాని, లక్ష్మీనరసింహ | తెలియదు |
| మండ్లిక్ | యజుర్వేదం | శ్రీవత్సస | రేణుక, రనిసవర్‌గావ్ | తెలియదు |
| మండ్వికర్ | యజుర్వేదం | లోహిత్ | రేణుక, మహూర్ మహారాష్ట్ర | తెలియదు |
| మషాల్కర్ | ఋగ్వేదం | గౌతమమహర్షి | భవాని, తులజాపూర్ | తెలియదు |
| మాతె | ఋగ్వేదం | కౌండిన్య | భవాని, తులజాపూర్ | తెలియదు |
| మతేకర్ | ఋగ్వేదం | గార్గేయ | రేణుక మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| మేభాటె | ఋగ్వేదం | అత్రి | నరసింహస్వామి, నీర్ నరసింహపూర్ | తెలియదు |
| మాయి | ఋగ్వేదం | భార్గవ | మహాదేవ, త్రయంబకేశ్వర్ | తెలియదు |
| మేధి | యజుర్వదం | భరద్వాజ | శ్రీగణేష్, | తాలేగావ్, దబడె |
| మెల్‌గిరి | ఋగ్వేదం | కాశ్యప | శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుపతి | మెల్‌గిరి |
| మెన్‌జోగె | ఋగ్వేదం | కౌశిక | తులజాపూర్ భవాని & ఖండోబా జెజూరి | తెలియదు |
| మేరు | యజుర్వేదం | గార్గేయ | జ్యోతిబా, కొల్హాపూర్ | లతూర్, మహారాష్ట్ర |
| మలాగి | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| మలాస్ | యజుర్వేదం | తెలియదు | రేణుక మహూర్, మహారష్ట్ర | తెలియదు |
| మీరాజ్‌గావ్‌కర్ | ఋగ్వేదం | అత్రి | శ్రీమారుతీ చల్కాపూర్, బీదర్ జిల్లా | తెలియదు |
| మిత్రగోత్రి | ఋగ్వేదం | | మైత్రేయునరసింహ | తెలియదు |
| మోడ్గి | యజుర్వేదం | తెలియదు | వాకడ్మని, చౌ | తెలియదు |
| మోగె | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| మోగ్రే | యజుర్వేదం | వత్సస | మహాలక్ష్మీగుడి (అంబాబాయి) కొల్హాపూర్ | పాల్గర్ |
| మొహరికర్ | ఋగ్వేదం | కౌశిక | నరసింహ, నీర నరసింహపూర్ పూణా దగ్గర | తెలియదు |
| మొహలిర్ | ఋగ్వేదం | జమదగ్ని | సప్తశృంగి వాణి(నాసిక్) | తెలియదు |
| మొహోల్‌కర్ | ఋగ్వేదం | పుతిమస్తందిభవాని | తులజాపూర్, వేంకటేశ్వర తిరుపతి | తెలియదు |

(ఇంకావుంది)

# వార్తలు

## డాక్టరేట్ స్వీకరించిన "మద్దిరాల"


కోల్‌కత్తా యూనివర్శిటీలో డాక్టరేట్‌ను అందుకుంటున్న సత్యవేణుశర్మ

**నిడదవోలు:** జ్యోతిష్య శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఇప్పటికే పలు డాక్టరేట్‌లు, అవార్డులను సొంతం చేసుకున్న నిడదవోలు పట్టణానికి చెందిన డాక్టర్ మద్దిరాల సత్యవేణుశర్మ ఇటీవల మరో డాక్టరేట్‌ను స్వీకరించారు. కోలకత్తాలోని అంతర్జాతీయ కృష్ణమూర్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ సిల్వర్ జేబ్లీ వేడుకలను పురస్కరించుకుని ఫిబ్రవరి 6,7.8 తేదీల్లో అంతర్జాతీయ జ్యోతిష్య సెమినార్ 2015ను నిర్వహించారు. ఈసందర్భంగా సెమినార్‌లో వైస్ చాన్స్‌లర్ ద్వారా మద్దిరాల సత్యవేణుశర్మకు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. అనంతరం రత్నకిరీటధారణను చేశారు. కాగా డాక్టరేట్‌ను స్వీకరించిన మద్దిరాల సత్యవేణుశర్మను నిడదవోలు పట్టణ ప్రముఖులు అభినందించారు.
(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం. ఉండి)

## మడనూరులో బ్రాహ్మణ సమారాధన

**కొత్తపట్నం:** ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మడనూరు గ్రామంలో ఈతముక్కల మడునూరు బ్రాహ్మణ సేవా సంఘం వారిచే నిర్మించబడిన నూతన భవనమునందు మహాశివరాత్రి ఐదుపూటలు వివిధప్రాంతముల నుండి వచ్చిన బ్రాహ్మణ యాత్రికులకు అన్నదానం నిర్వహించారు. సత్రము నందు గల వేదపాఠశాలవిద్యార్థులచే రుద్రాభిషేకం జరిపారు. బ్రాహ్మణులకు శుభ కార్యక్రమములు నిర్వహించుటకు అన్ని వసతులు సమకూర్చామని సంఘం అధ్యక్షులు పోలూరి ఉమామహేశ్వరరావు తెలిపారు. చివుకుల సుబ్రహ్మణ్యం, శివరాజు జగన్మోహనరావు, జేటూరి కృష్ణమూర్తి, మరియు జిల్లా బ్రాహ్మణ సంఘం కోశాధికారి భండారం శాయికృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు సహకారం అందిస్తా

**- ఐవైఆర్ కృష్ణారావు వెల్లడి**



**కందుకూరు:** అందిస్తానని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవై ఆర్.కృష్ణారావు అన్నారు. ఫిబ్రవరి 20 తేదీన ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణంలో స్కంధపురి పట్టణ బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన సామాజిక భవనం మొదటి అంతస్తును కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదట ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.25 కోట్లు కేటాయించినదని, రాష్ట్రంలోని అర్చకులకు నెలకు రూ.ఐదువేల చొప్పున వేతనం ఇవ్వాలని ప్రభు త్వం నిర్ణయించినదని అన్నారు. **బ్రాహ్మణ సేవా సమితి కార్యవర్గం వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సత్కరించారు.** ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రమణకుమారి, బ్రాహ్మణసేవా సమితి అధ్యక్షులు పెద్దిరాజు,కార్యదర్శిమల్లిఖార్జునరావు, ఎంవి నరసింహరావు, ఐ.నాగేశ్వర రావు, ఎ.వి.రావు తదితరులు పాల్గొన్నారు.
సేకరణ: భండారం శాయికృష్ణశర్మ,

షిర్డీసాయిబాబా భక్తుల ఆత్మీయ మాసపత్రిక
"సాయిసన్నిధి" చదవండి!

## షార్ డైరెక్టర్ ప్రసాద్‌కు విక్రమ్ సారాభాయ్ అవార్డు



**శ్రీహరికోట:** ప్రతిష్ఠాత్మక విక్రమ్‌సారాభాయ్ అవార్డుకు షార్ డైరెక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ ఎంపికయ్యారు. భారతీయ సైన్స్ కాంగ్రెస్ అందించే ఈ అవార్డుకు 2014–15కు ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు సైన్స్ కాంగ్రెస్ ప్రతినిధులు ఫిబ్రవరి 21వ తేదీన ప్రకటించారు. కాగా, ప్రసాద్‌కు కేంద్రం నిరుడు పద్మశ్రీ అవార్డు అందించింది. ఇస్రో చైర్మన్లుగా పనిచేసిన మాధవనాయర్, కె.రాధాకృష్ణన్‌లతో పాటు డీఆర్‌డీవో శాస్త్రవేత్త వీకే సారస్వత్ గతంలో ఈపురస్కారం పొందగా తొలిసారి ఓ తెలుగు శాస్త్రవేత్త దీనికి ఎంపికయ్యారు.
(కొండూరివెంకట సుబ్రహ్మణ్యం.ఉండి)

## రాంబాబు ఎన్నిన హర్షణీయం



ఇటీవల తాడేపల్లి గూడెం, గాయత్రీ బ్రాహ్మణ కళ్యాణ మండపము నందు సంఘఅధ్యక్షులు గుళ్ళపల్లి శివశర్మ శ్రౌతి అధ్యక్షతన జిల్లా సమావేశము జరిగినది. ఈ సమావేశములో ప్రధాన కార్యదర్శి ముఖ్యసలహాదారుల ఎన్నిక జరిగినది. జిల్లా సంఘ ప్రధానకార్యదర్శిగా తోలేటి రాంబాబు (మార్టేరు) ముఖ్య సలహాదారునిగా యామిజాల నరశింహమూర్తి ఎన్నికగాబడినారు. ఇప్పటి వరకు ప్రధాన కార్యదర్శిగా ఉన్న యామిజాల నరశింహమూర్తిని వారి సేవలు గుర్తుచేసుకొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పలువురు ప్రతినిధులు కొనియా డారు. నూతనంగా ఎన్నిక గాబడిన తోలేటి రాంబాబుని పలువురు అభినందించారు. తదనంతరం రాబోయే పుష్కరాలు బ్రాహ్మణ సేవా కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. త్వరలో కొవ్వూరు బ్రాహ్మణ సంఘ సహకారంతో సమావేశం అతి త్వరలో నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో జనవరి 11న నెల్లూరులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శిగా పుల్లాభొట్ల సూర్యనారాయణ మూర్తి (తాడేపల్లి గూడెం) వారు ఎన్నిక అయినట్లు ప్రకటించడం పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం ముఖ్య సలహాదా రునిగా గుళ్ళపల్లి శివశర్మ శ్రౌతి నియమితులైనారు.
(కొండూరి వెంకట సుబ్ర హ్మణ్యం.ఉండి)

శుచి,రుచి.అభిరుచుల మేలుకలయిక
శ్రీ పవన్‌సాయి
శుచి,రుచి.అభిరుచుల మేలుకలయిక

బ్రాహ్మణ కేటరింగ్

అనుభవజ్ఞులైన తెనాలి వంటవారు,మర్యాదతో మెలిగే సిబ్బంది,
సాంప్రదాయక రుచులతో ఏ ప్రాంతానికైనా మీకోసం...

రంగావఝ్ఝుల సత్యనారాయణ శాస్త్రి
ఫోన్:08647-225454
సెల్:9296853812,9966460340
శ్రీవీరాంజనేయస్వామివారి దేవస్థానంలో,అరండల్‌పేట,
నరసరావుపేట.గుంటూరుజిల్లా
గమనికగుంటూరు,ప్రకాశం,విజయవాడ,హైదరాబాద్ ప్రాంతాల
వారు కూడా మా క్యాటరర్స్ సేవలు పొందవచ్చును.



## శతాధిక వృద్ధునిచే నూతన క్యాలండర్ ఆవిష్కరణ

ఇటీవల అద్దంకిలోని షిరిడిసాయి కళ్యాణ మండపము నందు అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం వారి నూతన క్యాలండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో, **శతాధిక వృద్ధుడు 103సంవత్సరముల వయసుగల మిన్నికంటి కోట్వేరరావు 2015 సంవత్సరపు నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు.** ఈ ఈ సందర్భంగా సంఘ **అధ్యక్షుడు మాదిరాజు శ్రీరామచంద్ర మూర్తి** మాట్లాడుతూ **"కాలచక్రాన్ని జయించి నిలిచే వ్యక్తులు అతి కొద్ది మంది ఉంటారని, అటువంటి వారిలో మిన్నికంటి కోటేశ్వరరావు ఒకరని, వారి అమృత హస్తాల మీదుగా 2015 నూతన క్యాలండర్‌ను ఆవిస్కరింపజేయడం తన అదృష్టమని, తనకు ఎంతో ఆనందరంగా ఉందని, ఈ అదృష్టం ఒక్క అద్దంకి బ్రాహ్మణులకు మాత్రమే దక్కిందని అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం చరిత్రలో ఈ రోజు సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు"** అని ఆయన కొనియాడారు. మిన్నికంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ **"శతాధిక వృద్ధుడనైన తన చేత క్యాలండర్‌ను ఆవిష్కరిపంజేసి, సంఘ అధ్యక్షుడైన మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి చరిత్ర సృష్టించాడని, తన లాంటి పెద్దలను గౌరవించే ప్రతివారికి పెద్దల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రశంసించాడు.** తరువాత సంఘపెద్దలు తమ తమ అమూల్యమైన ప్రసంగాలు అందించారు. **అనంతరం మిన్నికంటి కోటేశ్వరరావుని "ఆంధ్రరత్న" అవార్డు గ్రహీత, సంఘ ఉపాధ్యక్షుడు అయినటువంటి స్వర్ణ సుబ్బారావుని సంఘం దుశ్శాలువాలతో సత్కరించింది.** ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వెలిదండ్ల నాగేశ్వరరావు, కోశాధికారి భద్రిరాజు మోహన కృష్ణారావు, సంఘ గౌరవాధ్యక్షులు టంగుటూరి ప్రకాశం, సంఘ ఉపాధ్యక్షులు పొలవరపు అనుప్రసాద్, అక్కిపెద్ది సీతాబాలసుబ్రహ్మణ్యశర్మ, బ్రాహ్మణ సంఘ మాజీ అధ్యక్షులు డా॥వలివేటి సుబ్బారావు, ఎల్.ఐ.సి డెవలెప్‌మెంట్ ఆఫీసర్ కుందుర్తి అనంతరామకృష్ణ, సంఘ సభ్యులు కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈదర శివప్రసాద్, శివరాజు వెంకటరమణ మూర్తి, మాదిరాజు వెంకట రామయ్య, చంద్రపాటి కృషీకేశవరావు, ఉప్పలపాటి ఉదయ్, లక్కరాజు కౌండిన, తాడిగడప ఉమామహేశ్వరశాస్త్రి, భాగవతుల వెంకటాచార్యులు, మంచిళ్ళ శ్రీనివాసరావు, పొలంరాజు మారుతి, చెవిటిగంటి అప్పయ్యశాస్త్రి, పొన్నలూరి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. సంఘ యువజనవిభాగం అధ్యక్ష కార్యదర్శులు ఇస్కపల్లి నాగరాజు,తమ్మవరపు మురళీకృష్ణ, సభ్యులు కోటరాజేష్, కౌశిక్, సంగ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి స్వర్ణ అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లక్కరాజు చంద్రశేఖర్, వామరాజు వెంకటేశ్వర్లు, కోలలపూడి శ్రీనివాసరావు, నరసింహమూర్తి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## "దర్శనమ్" ప్రచురించిన "జిల్లెళ్ళమూడి అమ్మబొమ్మల కథ" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఏపి సిఎం చంద్రబాబునాయుడు



